# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



| సంపుటి - 01 | సంచిక - 225 | హైదరాబాద్ | గురువారం | 28- 11 -2024 | పేజీలు - 6 | వెల.4/- |
|---|---|---|---|---|---|---|


## రామంతాపూర్‌లో పేలిన ఎలక్ట్రిక్ బైక్

- పక్కన ఉన్న మరో 8 బైక్‌లు దగ్ధం..!



హైదరాబాద్, నవంబర్ 27(ప్రజాక్షేత్రం:

హైదరాబాద్ రామంతాపూర్‌లో ఓ ఇంట్లో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఎలక్ట్రిక్ బైక్ బ్యాటరీ ఒక్కసారిగా పేలి మంటలు చెలరేగాయి. దీంతో ఆ పక్కనే పార్కింగ్‌లో ఉన్న మరో 8బైక్‌లకు మంటలువ్యాపించాయి. బుధవారం తెల్లవారుజామున మిగతా 2లో...

## కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాల్లేవు

- మంత్రివర్గ విస్తరణ విషయమై పార్టీ అధిష్టానానిదే నిర్ణయం
- ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వెల్లడి



హైదరాబాద్, నవంబర్ 27(ప్రజాక్షేత్రం:

తెలంగాణలో కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాలు లేవని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. తమలో విభేదాలు అంటూ పసలేని విమర్శలు మిగతా 2లో...

## ఇస్రో శుక్రయాన్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

న్యూఢిల్లీ, నవంబర్ 27(ప్రజాక్షేత్రం:



భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ కీలకమైన మిషన్లు చేపట్టబోతున్నది. వీనస్‌తో పాటు గగన్‌యాన్, చంద్రయాన్-3 ప్రాజెక్టులకు సిద్ధమవుతున్నది. 2028లో ఇస్రో శుక్రయాన్ మిషన్ ప్రయోగించనుండగా.. ఈ ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం తెలిపిందని ఇస్రో డైరెక్టర్ నీలేశ్ దేశాయ్ తెలిపారు. సింథటిక్ ఎపర్చర్ రాడార్, అల్ట్రావైలెట్ ఇమేజింగ్ సిస్టమ్ తదితర అత్యాధునిక మిగతా 2లో...

# రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడి

- మత మార్పిడికి పాల్పడడం రాజ్యాంగాన్ని మోసం చేయడమే
- మతంపై విశ్వాసం లేకుండా మత మార్పిడి
- మత మార్పిళ్లకు కులధ్రువీకరణ పత్రాలు అనుమతించం
- మత మార్పిళ్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, నవంబర్ 27(ప్రజాక్షేత్రం:

మత మార్పిళ్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మతంపై విశ్వాసం లేకుండా కేవలం రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడికి పాల్పడడం రాజ్యాంగాన్ని మోసం చేయడమే అవుతుందని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. క్రైస్తవ మతానికి చెందిన ఓ మహిళకు షెడ్యూల్డ్ కుల ధ్రువీకరణ పత్రాన్ని నిరాకరిస్తూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. కేవలం రిజర్వేషన్ ప్రయోజనాల కోసం నమ్మకం లేకపోయినా మతం మార్చుకోవడాన్ని సుప్రీం కోర్టు అనుమతించదని జస్టిస్ పంకజ్ మిథాల్, జస్టిస్ ఆర్ మహదేవన్ బెంచ్ మిగతా 2లో..

## వరంగల్ జిల్లాలో జడ్పీల గందరగోళానికి తెర

- అర్బన్, రూరల్ జిల్లా పరిషత్తుల్లో మార్పులు
- హనుమకొండ, వరంగల్ జడ్పీల ఏర్పాటు
- స్పష్టత ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

2లో




## దిలావర్‌పూర్‌లో రైతుల దెబ్బకు దిగొచ్చిన రేవంత్ రెడ్డి

- లగచర్లలోనూ తప్పు ఒప్పుకొని వెనక్కి తగ్గిపో
- వెనక్కి తగ్గినంత మాత్రాన రేవంత్ రెడ్డి కిరీటం పడిపోదు
- నవంబర్ 30 నుంచి బీఆర్ఎస్ 'గురుకుల బాట
- డిసెంబర్ 7 వరకు కొనసాగిస్తాం
- విద్యను రేవంత్ సర్కార్ సంక్షోభంలోకి నెట్టింది
- సీఎం ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోవడం లేదు
- ఆర్ఎస్ ప్రవీణ్ నేతృత్వంలో అధ్యయన కమిటీ వేస్తున్నాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, నవంబర్ 27(ప్రజాక్షేత్రం:

తప్పు ఒప్పుకొని వెనక్కి తగ్గినంత మాత్రాన రేవంత్ రెడ్డి కిరీటం ఏమీ పడిపోదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. దిలావర్‌పూర్‌లో రైతుల దెబ్బకు దిగొచ్చిన రేవంత్ రెడ్డి లగచర్లలోనూ లెంపలేసుకోవాలని సూచించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.వెంటనే లగచర్లలో... అల్లుడి కోసం... అదానీ కోసం... ఇండస్ట్రియల్ కారిడార్ ముసుగులో పెడుతున్న ఫార్మా, సిమెంట్ ఫ్యాక్టరీల ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమాయకులైన గిరిజనుల భూములను దొంగచాటుగా బలవంతంగా లాక్కునే కుట్రలకు ఇప్పటికైనా తెరదించాలని పేర్కొన్నారు. అక్కడ శాంతిని నెలకొల్పాల్సి ఉందన్నారు.ఢిల్లీలో రైతుల సంఘటన శక్తిలో ఉన్న బలం ముందు దేశ ప్రధాని కూడా చివరికి వెనక్కి తగ్గిన చరిత్ర మన కళ్ళ ముందు ఉందని కేటీఆర్ రాసుకొచ్చారు. అనాలోచిత నిర్ణయాలతో మొన్న లగచర్లలో లడాయికి కారణమైన మిగతా 2లో...

## పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్‌పై హైకోర్టు ఆగ్రహం

- చనిపోతే గానీ స్పందించరా అని నిలదీత..?

హైదరాబాద్, నవంబర్ 27 ప్రజాక్షేత్రం:




నారాయణపేట జిల్లా మాగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ ఘటనపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అధికారులు నిద్రపోతున్నారా అంటూ తీవ్రంగా స్పందించింది. వారంలో మూడుసార్లు ఫుడ్ పాయిజనింగ్ జరిగితే అధికారులు ఏం చేస్తున్నారని నిలదీసింది. స్కూల్‌లో ఫుడ్ పాయిజనింగ్ చాలా సీరియస్ అంశమని సీజే జస్టిస్ అలోక్ అరాధే అన్నారు. పిల్లలు చనిపోతే గానీ స్పందించరా? అంటూ హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. అధికారుల నిర్లక్ష్యానికి ఈ ఘటన నిదర్శనమని.. ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవడం లేదంటూ తలంటింది. ఘటనపై వారంలోగా కౌంటర్ దాఖలు చేస్తామని ప్రభుత్వం తరపున న్యాయవాది హైకోర్టుకు తెలుపగా.. మిగతా 2లో..

## మోదీ నిర్ణయమే ఫైనల్

- మా మధ్య ఎలాంటి విభేదాలు లేవు
- ఏక్‌నాథ్ షిండే కీలక వ్యాఖ్యలు



ముంబై, నవంబర్ 27 ప్రజాక్షేత్రం:

మహారాష్ట్రలో సీఎం పదవిపై ఉత్కంఠ కొనసాగుతున్న వేళ, రాష్ట్రపు అపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన మిగతా 2లో...

## ఫోన్ ట్యాపింగ్ కేసులో బెయిల్ కోసం పోలీసులు విశ్వ ప్రయత్నాలు

- తిరుపతన్న బెయిల్ పిటిషన్ డిసెంబర్ 18వ తేదీకి వాయిదా

న్యూఢిల్లీ, నవంబర్ 27 ప్రజాక్షేత్రం:




తెలంగాణ రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కేసు ఎంతటి దుమారాన్ని రేపిందో అందరికీ తెలిసిందే. ఈ కేసులో అరెస్ట్ అయిన పోలీసు అధికారులు బెయిల్ కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. అయితే వారికి ప్రతీసారీ నిరాశే మిగులుతోంది. ఈ కేసులో అరెస్ట్ అయిన పోలీస్ అధికారి తిరుపతన్న తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బెయిల్ కోసం అదనపు ఎస్పీ తిరు పతన్న సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ జరిగింది. దీనిపై కౌంటర్ దాఖలు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమయం కోరింది. దీంతో జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ మిగతా 2లో..

## గౌతమ్ అదానీపై గందరగోళం..

- లోక్‌సభలో విపక్షాల గందరగోళం
- అదానీ విషయంలో కేంద్ర సర్కార్ వైఖరి ఏమిటో చెప్పాలి
- సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపైనా చర్చ
- అసభ్యకర పోస్టుల వ్యవహారంపై కేంద్రం సీరియస్
- కఠినమైన చట్టాలను రూపొందించాన్న మంత్రి అశ్విని వైష్ణవ్

న్యూఢిల్లీ, నవంబర్ 27(ప్రజాక్షేత్రం:



అదానీని వెంటనే అరెస్ట్ చేయాలని రాహుల్ డిమాండ్అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీపై అమెరికాలో లంచం ఆరోపణలు, ఉత్తర ప్రదేశ్‌లోని సంభాల్‌లో జరిగిన హింసాకాండపై బుధవారం లోక్‌సభలో విపక్షాలు గందరగోళం సృష్టించాయి. మిగతా 2లో...

# వరంగల్ జిల్లాలో జడ్పీల గందరగోళానికి తెర

వరంగల్, నవంబర్ 27(ప్రజాక్షేత్రం):

రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు హనుమకొండ, వరంగల్ జిల్లా ప్రజా పరిషత్తులను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాల పునర్విభజనలో భాగంగా వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాలు ఏర్పాటు చేయగా.. ఆ తరువాత కొంత కాలానికి మండలాల మార్పులు, చేర్పులతో వాటి పేర్లు హనుమకొండ, వరంగల్ జిల్లాలుగా మార్చిన విషయం తెలిసిందే. కానీ జడ్పీల్లో మార్పులు చేయకపోవడంతో ఇన్ని రోజులు హనుమకొండ జడ్పీ వరంగల్ అర్బన్‌గా, వరంగల్ జడ్పీ వరంగల్ రూరల్ గా కొనసాగింది. దీంతో ప్రజలు, ప్రజా ప్రతినిధులతో పాటు ఆఫీసర్లలో కూడా గందరగోళం నెలకొంది. ఇప్పటికే జిల్లా ప్రజా పరిషత్తు పాలక వర్గాల గడువు ముగిసిపోవడం, తొందర్లోనే మళ్లీ ఎన్నికలు నిర్వ హించనున్న తరుణంలో ప్రభుత్వం మారిన మండలాల పరిధి లోనే హనుమకొండ, వరంగల్ జిల్లా ప్రజా పరిషత్తులను ఏర్పా టు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు మంగళవారం రాత్రి జీవో ఎంఎస్ నెంబర్ 68ను విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం 2016లో జిల్లాల పునర్విభజన చేపట్టింది. ఇందులో ఉమ్మడి వరంగల్ ను మొదట ఐదు జిల్లాలుగా విభజించింది. వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగామ, మహబూబా బాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలను ఏర్పాటు చేయగా.. 2019లో మరోసారి జిల్లాల పునర్విభజన చేపట్టి ములుగు జిల్లా ను కూడా ఏర్పాటు చేసింది. ఉమ్మడి వరంగల్‌లో ఆరు జిల్లాలు ఏర్పాటయ్యాయి. ఇదిలాఉంటే వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ జిల్లాల ఏర్పాటు సమయంలోనే కొంత అభ్యంతరాలు వ్యక్తమ య్యాయి. రెండు జిల్లాలను ఒకటిగా చేయాలనే డిమాండ్లు విని పించాయి. కానీ ప్రభుత్వం నుంచి అనుమతి రాకపోవడంతో వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ జిల్లాల పేరునైనా మార్చా లనే వాదనలు వినిపించాయి. దీంతో 2021 జూన్ లో హనుమకొండలో నిర్మించిన కలెక్టరేట్ ఓపెనింగ్ కోసం వచ్చిన అప్పటి సీఎం కేసీఆర్.. రెండు జిల్లాల పేరునుమార్చుతూ నిర్ణయం తీసు కున్నారు. ఈ మేరకు 2021 ఆగస్టు 12న మండలాల మార్పు లు, చేర్పులతో వరంగల్ అర్బన్ జిల్లాను హనుమకొండ జిల్లాగా, వరంగల్ రూరల్ జిల్లాను వరంగల్ జిల్లాగా మారుస్తూ ఆ వెంటనే ఉత్తర్వులు కూడా ఇచ్చారు. కానీ మండలాలు మారినా జడ్పీల విభజన జరగకపోవడంతో హనుమకొండ జడ్పీ వరంగల్ అర్బన్ గా, వరంగల్ జడ్పీ వరంగల్ రూరల్ గానే కొనసాగుతూ వచ్చాయి. దీంతో కొంతమేర గందరగోళం ఏర్పడింది. వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ రెండు జిల్లాల పరిధిలో మొత్తంగా 27 మండలాలు ఉన్నాయి. కాగా వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ నుంచి హనుమకొండ, వరంగల్ జిల్లాల ఏర్పాటు సమయంలో 14 మండలాలతో హనుమకొండ రెవెన్యూ జిల్లాగా ఏర్పాటైంది. 13 మండలాలతో వరంగల్ రూరల్ జిల్లా ఆవిర్భవించింది. కానీ అప్పటికే జిల్లా పరిషత్తు పాలక మండళ్లు కొనసాగుతుండగా, ప్రభుత్వం ఎలాంటి మార్పులు చేయకుండానే పాత పద్దతిలోనే జడ్పీలను కొనసాగించింది. వాస్తవానికి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి హనుమకొండ జిల్లాలో వచ్చే రెండు మండలాలు, వరంగల్ జిల్లాకు చెందిన రెండు మండలాలను మినహాయించి ప్రత్యేకంగా 12 మండలాలతో హనుమకొండ, 11 మండలాలతో వరంగల్ జడ్పీలను ఏర్పాటు చేయాల్సి ఉంది. హనుమకొండ జిల్లా పరిధిలో హనుమకొండ, కాజీపేట మండలాలు, వరంగల్ జిల్లా పరిధిలోని వరంగల్, ఖిలావరంగల్ మండలాలు పూర్తిగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనే ఉన్నాయి. ఆ మండలాలు పోనూ హనుమకొండ జిల్లా పరిధిలో 12, వరంగల్ జిల్లా పరిధిలో 11 మండలాలు ఉన్నాయి. ఇప్పుడు అవే మండలాలలో జడ్పీలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. దాని ప్రకారం హను మకొండ జిల్లా పరిషత్తు పరిధిలో 12 మండలాలు ఉండగా.. అందులో ఐనవోలు, హసన్ పర్తి, ధర్మసాగర్, వేలేరు, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, కమలాపూర్, పరకాల, నడికూడ, ఆత్మకూరు, దామెర, శాయంపేట మండలాలు ఉన్నాయి. వరంగల్ జడ్పీ పరిధిలో 11 మండలాలు ఉండగా.. అందులో గీసుకొండ, సంగెం, వర్ధన్నపేట, పర్వతగిరి, రాయపర్తి, నర్సంపేట, చెన్నా రావుపేట, నల్లబెల్లి, దుగ్గొండి, ఖానాపురం, నెక్కొండ మండలాలున్నాయి.

## రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడి

మెదటి పేజీ తరువాయి

పేర్కొంది. ఇలా చేయడం కోటా విధానం ప్రాథమిక, సామాజిక లక్ష్యాలను బలహీనపరిచినట్లే అవుతుందని తెలిపింది. అలా చేయడం బలహీన వర్గాల కోసం ఉద్దేశించిన రిజర్వేషన్ల విధానాల స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని, అది రాజ్యాంగాన్ని మోసం చేయడమే అవుతుందని అభిప్రాయపడింది. హిందూ తండ్రికి, క్రైస్తవ తల్లికి పుట్టిన సెల్వరాణి అనే ఓ మహిళ క్రైస్తవురాలిగా బాప్టిజం తీసుకుంది. ఆ తర్వాత తాను హిందువుగా ప్రకటించుకుంది. 2015లో పుదుచ్చేరిలోని అప్పర్? డివిజన్ కర్క్ పోస్ట్?కు దరఖాస్తు చేసుకునేందుకు ఎస్?సీ సర్టిఫికెట్? ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించింది. తాను హిందూ మతాన్ని ఆచరిస్తున్నానని, అందుకే ఎస్?సీ సర్టిఫికెట్ కావాలని కోరింది. విచారణ చేపట్టిన హైకోర్టు కుల ధ్రువీకరణ పత్రం ఇచ్చేందుకు నిరాకరించి. దీనిపై సుప్రీం కోర్టులో సవాల్ చేయగా హైకోర్టును తీర్పును సమర్థించింది. పిటిషనర్? క్రైస్తవ మతాన్ని ఆచరిస్తూనే ఉన్నారని, ఆమె తిరిగి హిందూ మతంలోకి మారినట్లు ఎటువంటి ఆధారాలు లేవని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పిటిషనర్ తండ్రి షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తి అయిన తర్వాత క్రిస్టియన్?గా మతం మార్పినట్లు డాక్యుమెంటరీ ఆధారాల ద్వారా స్పష్టమైనట్లు న్యాయస్థానం తెలిపింది. పిటిషన్?రకు వ్యతిరేకంగానే సాక్ష్యాలు ఉన్నాయని, కేవలం రిజర్వేషన్? ప్రయోజనాల కోసమే మత మార్పిడి చేసుకున్నట్లుగా అర్థమవుతుందని పేర్కొంది. అందుకే కుల ధ్రువీకరణ పత్రాన్ని ఇచ్చేందుకు అనుమతించమని సుప్రీం కోర్టు తీర్పులో పేర్కొంది.

## దిలావర్‌పూర్‌లో రైతుల దెబ్బకు దిగొచ్చిన రేవంత్ రెడ్డి

మెదటి పేజీ తరువాయి

రేవంత్ రెడ్డి.. తన మొండి వైఖరి వల్లే నిన్న నిర్మల్‌లో ఇథనాల్ మంటలను రాజేశారని ఆరోపించారు. తలకు మాసిన ఆలోచనలతో రేపు రేవంత్ ఏ జిల్లాలోని... ఏ పచ్చని పంట పొలాల్లో ఎలాంటి బాంబు పేలుస్తారోననే భయం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులందరిలో వ్యక్తమవుతోందన్నారు. ప్రజల అభీష్టం మేరకు నడుచుకోవడం... వారి మనోభావాలను గౌరవించడమనేది పాలకుడి ప్రాథమిక విధి అని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని గుర్తెరిగి వెంటనే నిర్మల్ తరహాలోనే... సొంత నియోజకవర్గంలో లగచర్ల సమరానికి ఫుల్ స్టాప్ పెట్టాలని హితవు పలికారు. లేదంటే జరిగే పరిణామాలకు సీఎం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు పరిశీలిస్తారు. గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టిందని కేటీఆర్ ఆరోపించారు. 11 నెలల్లో 52 మంది విద్యార్థుల మృతి చెందారని, ఇందులో 38 ఫుడ్ పాయిజన్ సంఘటనలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో ఈ ముఖ్యమంత్రి విద్యార్థులను పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి కనీసం విద్యాశాఖ మంత్రి లేడన్నారు. అయినా సీఎం ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోవడం లేదని ఎద్దేవా చేశారు. విద్యార్థులు చనిపోతున్నప్పటికీ ఒక్క సమీక్ష నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదని హెచ్చరించారు. గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరఫున అధ్యయన కమిటీ వేస్తున్నామన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో గురుకుల అధ్యయన కమిటీ వేస్తున్నట్లు తెలిపారు. గురుకులాలను పరిశీలించి ఈ కమిటీ నివేదిక ఇస్తుందన్నారు. ఈ అంశాలను తాము అసెంబ్లీలో లేవనెత్తుతామన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో బెయిల్ కోసం పోలీసులు విశ్వ ప్రయత్నాలు

మెదటి పేజీ తరువాయి

కోటేశ్వర్ సింగ్‌ల ధర్మాసనం కౌంటర్ దాఖలుకు రెండు వారాల సమయం ఇస్తూ.. తదుపరి విచారణ డిసెంబ ర్ 18వ తేదీకి వాయిదా వేసింది. కాగా ఫోన్ ట్యాపింగ్ కేసులో అదనపు ఎస్పీ తిరుపత న్నను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. బెయిల్ కోసం హైకోర్టులో పిటిషన్ వేయగా.. అందుకు న్యాయస్థానం అంగీకరించలేదు. తిరపతన్నకు బెయిల్ రద్దు చేస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది. అయితే హైకోర్టు బెయిల్ రద్దు చేయడాన్ని సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై గురువారం (అక్టోబర్ 24న) న్యాయస్థానం విచారణ చేసింది. జస్టిస్ బీవీ నాగరత్న , జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. ఈ కేసుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. ఛార్జ్‌షీట్ ఫైల్ చేసి మూడు నెలలు అయిన తర్వాత కూడా హైకోర్టు బెయిల్ ఎందుకు నిరాకరించిందని ధర్మాసనం ప్రశ్నిస్తూ.. తదుపరి విచారణను నవంబర్ 27కు వాయిదా వేసింది. ఈరోజు విచారణ జరిపిన సుప్రీం కోర్టు తదుపరి డిసెంబర్ 18వ తేదీకి వాయిదా వేసింది. కాగా.. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న తిరుపతన్నకు ఇటీవల హైకోర్టు బెయిల్ రద్దు చేసిన విషయం తెలిసిందే. తిరుపతన్న దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను న్యాయస్థానం నిరాకరించింది. తిరుపతన్న ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు ఆధారాలు ఉన్న నేపథ్యంలో బెయిల్ ఇవ్వలేమని స్పష్టం చేసింది. కేసు విచారణ కీలక దశలో ఉన్న సమయంలో బెయిల్ ఇస్తే... దాన్ని వల్ల దర్యాప్తుపై ప్రభావం పడే అవకాశం ఉంటుందని హైకోర్టుకు పోలీసులు తెలియజేశారు. పోలీసుల వాదనలతో హైకోర్టు ఏకీభవించింది. ఫోరెన్సిక్ ల్యాబరేటరీ నివేదిక ప్రకారం దర్యాప్తు చేయాలని ఖాకీలను కోర్టు ఆదేశించింది. అలాగే తిరుపతన్నకు బెయిల్ మంజూరు చేయలేమని స్పష్టం చేస్తూ.. ఈ కేసును హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. దీంతో హైకోర్టును తీర్పును సవాల్ చేస్తూ తిరుపతన్న సుప్రీంను ఆశ్రయించారు.

## కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాల్లేవు

మెదటి పేజీ తరువాయి

చేస్తే ప్రతిపక్షాలకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోన్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంతమంది కాకుల్లా అరుస్తున్నారని విమర్శించారు. మంత్రివర్గ విస్తరణ విషయమై పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందన్నా రు. కాగా, మూసీ నిర్వాసితులు వ్యాపారాలు చేసుకోవడానికి రుణ సదుపాయం కల్పిస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు. హైడ్రా, మూసీ విషయంలో పూర్తిగా ఆలోచించాకే ముందుకు పోతున్నామన్నారు. మూసీ ప్రాజెక్టు విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును తాము స్వాగతిస్తున్నామన్నారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్ నేతలు వేలాది ఎకరాలు కాజేశారన్నారు. బీఆర్ఎస్ నేతలు కాజేసిన భూముల వివరాలను బయటకు తీస్తామన్నారు.

## రామంతాపూర్‌లో పేలిన ఎలక్ట్రిక్ బైక్

మెదటి పేజీ తరువాయి

మూడు గంటల సమయంలో వివేక్‌నగర్‌లో ఈ ఘట న చోటు చేసుకుంది. మంటలను అదుపు చేసేందుకు స్థానికులు ప్రయత్నించారు. అప్పటికే పూర్తిగా బైకులు దగ్ధమయ్యాయి. కేసు నమోదు చేసుకున్న ఉప్పల్ పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఇటీవలే జగిత్యాల జిల్లాలో కూడా ఎలక్ట్రిక్ బైక్ పేలింది. జగిత్యాల రూరల్ మండలం బాలపెల్లి గ్రామంలో బైక్‌కు ఛార్జింగ్ పెడుతుండగా.. ఈ ఘటన జరిగింది. ఛార్జింగ్ పెట్టిన కేవలం ఐదు నిమిషాలలోనే బైక్ పేలిపోయింది. కొనుగోలు చేసి 40 రోజులు కాకముందే బైక్ పేలడంపై బాధితుడు బెతి తిరుపతి రెడ్డి, కుటుంబ సభ్యుల ఆందోళన వ్యక్తం చేశారు. బైక్ డిక్కీలోనే వరి ధాన్యం డబ్బులు సుమారు రూ.1.90 లక్షలు ఉన్నట్టు బాధితుడు తిరుపతి రెడ్డి వాపోయారు. చాలా చోట్ల ఎలక్ట్రిక్ బైకులు పేలుతున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. అయితే వీటికి షార్ట్ సర్క్యూట్ కారణమా లేక ఇతర కారణాలా అనే విషయంలో స్పష్టత రావటం లేదు. మరోవైపు ఎలక్ట్రిక్ బైకుల కోనుగోళ్లు కూడా పెరుగుతున్నాయి. మార్కెట్ లోకి కొత్త కొత్త రకాల బైకులు వస్తున్నాయి.

## ఇస్రో శుక్రయాన్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

మెదటి పేజీ తరువాయి

టెక్నాలజీతో కూడిన పరికరాలతో శుక్రుడి వాతావరణంపై పరిశోధన జరుపనున్నది. దట్టమైన కార్బన్ డయాక్సైడ్, సల్ఫ్యూరిక్ ఆమ్లం, క్రియాశీల అగ్నిపర్వతాలను గుర్తించడంతో పాటు గ్రహం భౌగోళిక కార్య కలాపాలను అంచనా వేయడం మిషన్ ముఖ్య లక్ష్యాల్లో ఒకటి. చంద్రయాన్-3 విజయం తర్వాత.. జపాన్‌తో కలిసి చంద్రయాన్-4 ఇస్రో చేపట్టనున్నది. ఈ ప్రాజెక్టులో చంద్రుడిపై మట్టి, రాతి నమూనాలను సేకరించి తిరిగి భూమిపైకి చేరుకునేలా ప్రయోగం చేపట్టబోతున్నది. ఈ మిషన్‌కు కేంద్రం ఆమోదం తెలిపితే.. 2030 నాటికి మిషన్‌ను నిర్వహించగ లుగనున్నట్లు నీలేశ్ దేశాయ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మిషన్ శాస్త్రీయ ప్రాముఖ్యతను వివరించారు. మార్స్ ఆర్బిటర్ మిషన్ (మంగళ్‌యాన్) సాధించిన విజయాల ఆధారంగా ఇస్రో మార్స్ ప్రోగ్రామ్‌ను సైతం విస్తరిస్తున్నది. రాబోయే దశలో రెడ్ ప్లానెట్ చుట్టూ పరిభ్రమించడంతో పాటు ఉపరితలంపై ల్యాండింగ్‌కు ప్రయత్నించనున్నట్లు పేర్కొన్నారు. మార్స్ మిషన్‌లో ఓ ఉపగ్రహాన్ని అంగారకుడి కక్ష్యలో ఉంచడంతో పాటు ఉపరితలంపై ల్యాండింగ్‌కు ప్రయత్నాలు చేస్తామన్నారు. ఆ గ్రహంపై మరింత లోతుగా అధ్యయనం చేస్తామన్నారు. అలాగే, గగన్‌యాన్‌లో కీలకమైన మైలురాయిని చేరుకునేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. తొలిసారిగా గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా ఆస్ట్రోనాట్స్‌ని అంత రిక్షంలోకి తీసుకువెళ్లనున్నది. రాబోయే రెండేళ్లలో మిషన్ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఇన్‌శాట్-4ని భాగంగా వాతావరణ, సముద్రంపై పరిశోధనలను మెరుగుపరిచేందుకు కొత్త సెన్సార్లతు ఉపగ్రహాలను సిద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇన్‌శాట్-4 సిరీస్‌లో భాగంగా ప్రయోగించనున్న కొత్త సెన్సార్లు, ఉపగ్రహాలపై చర్చలు జరుపుతున్నామన్నారు. ఇక తొలిసారిగా అంతరిక్ష కేంద్రం ఏర్పాటుకు సంబంధించిన ప్రణాళికలకు సైతం కేంద్రం ఆమోదం తెలిపింది. ఇది ఐఎస్ఎస్ కంటే చిన్నగా ఉంటుంది. ఇస్రో స్పేస్ సెంటర్‌లో ఐదు మాడ్యూల్స్ ఉంటాయి. తొలి మాడ్యూల్ 2028లో ప్రారంభించనున్నారు. పూర్తి స్టేషన్ నిర్మాణం 2035 నాటికి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు.

## శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన రాజేంద్రనగర్ డిసిపి సిహెచ్ శ్రీనివాస్




శంకర్ పల్లి నవంబర్ 27 (ప్రజాక్షేత్రం):

శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ ను బుధవారం రాజేంద్రనగర్ డిసిపి సిహెచ్ శ్రీనివాస్ తనిఖీ చేశారు. డీసీపీకి నార్సింగి ఏసీపీ రమణ గౌడ్, సీఐ శ్రీనివాస్ గౌడ్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. డిసిపి స్టేషన్ పరిసరాలను పరిశీలించి రికార్డు లను తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలు సుకున్నారు. డిసిపి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. డయల్ 100 ఫిర్యాదులపై వేగంగా స్పందించాలన్నారు. సీసీ కెమెరాల ఆవశ్యకత గురించి ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. క్రైమ్ ఎస్ఐ సత్యనారాయణ, పోలీసులు పాల్గొన్నారు.

## గౌతమ్ అదానీపై గందరగోళం..

మెదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా విపక్ష ఎంపీలు కూడా నినాదాలు చేశారు. దీంతో తొలుత లోక్‌సభ 12 గంటల వరకు వాయిదా పడినప్పటికీ, ఆ తర్వాత గందరగోళం కొనసాగడంతో రోజంతా వాయిదా పడింది. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ అదానీని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. "చిన్నారోపణలతో ప్రజలను అరెస్టు చేసే కేంద్రం, ఇంత పెద్ద ఆరోపణల విషయంలో ఎందుకు నిశ్శబ్దంగా ఉంది?" అని ప్రశ్నించారు. అదానీ ఈ ఆరో పణలను అంగీకరిస్తాడని ప్రభుత్వం నమ్ముతుందా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. లంచాల ఆరోపణలపై ప్రభుత్వం ఎలా స్పదిస్తుందో అని ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. ఇక బీజేపీ ఎంపీ మహేష్ జెఠ్మలానీ మాత్రం ఈ వ్యవహారంపై కాంగ్రెస్‌ను విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ ఈ అంశాన్ని పెద్దది చేస్తోందని పేర్కొన్నారు. "భారత గ్రోత్ స్టోరీని అడ్డుకోవడమే యూఎస్ ఆరోపణల ఉద్దేశం," అని ఆయన అన్నారు. అదానీ గ్రూప్ కాంట్రాక్టులు పొందడంలో భారత శత్రు దేశాలను కూడా దాటగలిగిందని అభిప్రాయ పడ్డా రు. మరోవైపు ఏపీలో సోషల్ మీడియా పోస్టులపై ప్రకంపనలు కొనసాగుతున్నాయి. సోషల్ మీడియాలో కించపర్చేలా పోస్టులు పెట్టారంటూ ఇప్పటికే అనేక మందిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సోషల్ మీడియాలో విపరీత ధోరణులు కనిపిస్తున్నాయని.. నాయకులను, మహిళలను కించపరుస్తూ పోస్టులు పెడుతున్నారని సీఎం చంద్రబాబు నాయుడు సైతం పలుమార్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టే వాళ్లను వదిలిపెట్టబోమని హెచ్చరించారు.

సోషల్ మీడియాలో మహిళలను వేధిస్తున్న వారిని ఎలా నియంత్రిం చాలనే అంశం పై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇలా సోషల్ మీడి యాలో అసభ్య పోస్టులపై తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. దేశ వ్యాప్తంగా ఇదేరకమైన వ్యతిరేకత, ఆగ్రహం వ్యక్తం అవుతున్నా యి. ఈ క్రమంలో.. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టుల వ్యవహారంపై కేంద్రం ప్రభుత్వం లోక్‌సభ వేదికగా కీలక ప్రకట న చేసింది.. అలాంటి వాళ్ల సంగతి చూస్తామంటూ పేర్కొంది. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై సీరియస్ అయిన కేంద్ర ం.. అసభ్య కంటెంట్ నియంత్రించడానికి కఠిన చట్టం తెస్తామని కేంద్రం తెలిపింది. సోషల్ మీడియాలో అసభ్య కరమైన కంటెంట్‌ను తనిఖీ చేసేలా చట్టాలను రూపొందిం చాల్సిన అవ సరం ఉందని కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ అంశంపై స్టాండింగ్ కమిటీ దృష్టిపెడు తుందని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. మనకు, విదే శాలకు సంస్కృతుల్లో చాలా తేడా ఉందని చెప్పారు.. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై.. ప్రశ్నోత్తరాల్లో ఎంపీ అరుణ్ గోవిల్ ప్రశ్నకు అశ్వినీ వైష్ణవ్ ఈ విధంగా జవాబు చెప్పారు. దినపత్రికలు, మీడియా సంస్థల్లో ఎడిటోరియల్ కంటెంట్‌ను తని ఖీ చేయడానికి ప్రత్యేకంగా ఎడిటోరియల్ వ్యవస్థ ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏవైనా తప్పులు దొర్లితే దాన్ని సరి చేస్తారని.. సోషల్ మీడియాలో మాత్రం అలాంటి వ్యవస్థ ఏదీ లేదంటూ తెలిపారు. యూజర్లు మీడియాకు మించి స్వేచ్ఛగా వ్యవహరిస్తోన్నారని, ఫలితంగా అనేక రకాల అసభ్యకరమైన కంటెంట్ పోస్ట్ అవుతోందని తెలిపారు. ఈ సమస్యను పార్ల మెంటు స్టాండింగ్ కమిటీ టేకప్ చేస్తుందని.. కఠినమైన చట్టా లను రూపొందించాలని తాను కోరు కుంటున్నానని అశ్విని వైష్ణ వ్ తెలిపారు. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్‌లలో అసభ్యకరమైన కంటెంట్‌ను అరికట్టడానికి ప్రస్తుత చట్టాలను మరింత కఠినతరం చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ నొక్కిచెప్పారు.

## పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్‌పై హైకోర్టు ఆగ్రహం

మెదటి పేజీ తరువాయి

ఆగ్రహం వ్యక్తం చేసింది. వివరాల సేకరణకు వారం సమయం ఎందు కని నిలదీసింది. హైకోర్టు ఆదేశిస్తేనే అధికారులు పని చేస్తారా అని నిలదీసింది. నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తే ఐదు నిమిషాల్లో హాజరవుతారని హైకోర్టు చెప్పింది. అధికారులకు కూడా పిలున్నారని.. మాన వతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించింది. ఘటనపై భోజన విరామం తర్వాత పూర్తి వివరాలు అందజేస్తామని ఏఏజీ కోర్టుకు తెలిపారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని హైకోర్టులో పిల్ దాఖలైంది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో తరుచూ భోజనం వికటిస్తుందని ప్రభాకర్ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నారాయణపేట జిల్లా మాగనూరు జడ్పీ పాఠశాలలో మంగళవారం ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసిన పిల్లలు అస్వస్థతకు గురయ్యారు. దాదాపు 30 మంది విద్యార్థులు వాంతులు, తలనొప్పి, కడుపు నొప్పితో బాధపడగా.. వెంటనే వారిని మక్తల్ ఆసుపత్రికి తరలించారు. పాఠశాలలో వారం వ్యవధిలోనే మరో సారి ఫుడ్ పాయిజనింగ్ జరిగింది. ఇంతకు ముందు 20న ఫుడ్ పాయిజనింగ్ కారణంగా వంద మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజనింగ్ కేసులు వెలుగు చూస్తున్నాయి. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గురుకుల పాఠశాలలోనూ ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. 60 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనలో చౌదరి శైలజ అనే విద్యార్థి పరిస్థితి విషమించి.. చివరకు చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం విధితమే. శైలజకు అక్టోబర్ 30న పాఠశాలలో వాంతులు విరేచనాలు కావడంతో వాంకిడి వైద్యశాలలో చికిత్స అందించారు. ఆ తర్వాత పరిస్థితి విష మించడంతో మంచిర్యాలలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసి మెరుగైనవైద్యం కోసం హైదరాబా ద్‌లోని నిమ్స్‌కు తరలించారు. దాదాపు 20 రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్సపొందిన విద్యార్థిని గత సోమవారం తుదిశ్వాస విడిచింది.

## మోదీ నిర్ణయమే ఫైనల్

మెదటి పేజీ తరువాయి

తనకు ఎలాంటి అసంతృప్తి లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పదవిపై ఎలాంటి నిర్ణయమైనా ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నిర్ణయమే తుది నిర్ణయమని ఆయన పేర్కొన్నారు. బుధవారం థానేలో తన నివాసంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేశారు."పోరాటం నా రక్తంలో ఉంది,"అని ఏక్‌నాథ్ చెప్పారు. మహాయుతి గెలుపు కోసం ఆయన పలు సంవత్సరాల పాటు కార్యకర్తగా పనిచేసినట్లు పేర్కొన్నారు."నేను ఒక కార్యకర్తగా పని చేసి ఒక కార్యకర్తలా చెప్పులు అరిగేలా తిరిగానని పేర్కొన్నారు' 'అని తెలిపారు.

పార్టీకి వచ్చిన విజయం గురించి, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు మహావికాస్ అఘాడీ కూటమిని తిరస్కరించిన విషయం మీద శింధే వ్యాఖ్యానించారు. "మా దృష్టి లో ముఖ్యమంత్రి అంటే ప్రజలతో నేరుగా సంబంధం ఉన్న వ్యక్తి," అని ఆయన చెప్పారు. తాను ఎప్పటికీ అధికారికంగా ఒక ముఖ్యమంత్రిగా ప్రవర్తించలేదని, ఒక సాధారణ వ్యక్తిగా ప్రజల మధ్య తిరిగానని చెప్పారు. ఆయన ఒక రైతు కుటుంబం నుండి వచ్చారని, పేదల కష్టాలను బాగా అర్థం చేసుకునే వ్యక్తిగా ఉన్నారని వెల్లడించారు. "జీవితంలో ఎన్నో అడ్డంకులు చూశాను," అని ఆయన తెలిపారు. మహారాష్ట్ర అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని, బాల్ థాక్రే ఆశయాలను కొనసాగించగలిగే విధంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఆయనకు ప్రధాని మోదీ నుండి పూర్తిగా మద్దతు ఉందని అన్నారు. "ప్రమో షన్ల కోసం అనవసరంగా వార్తల్లో ఉండాలని నాకు అభిరుచి లేదు," అని స్పష్టం చేశారు. తన సహచర మంత్రులతో కలిసి తాను 24/7 పనిచేశామని, ఇకపై ముఖ్యమంత్రిగా ఎవరు నియ మించబడతారో బీజేపీ హైకమాండ్‌నే నిర్ణయించాల్సి ఉందని చెప్పారు."ముఖ్యమంత్రి పదవిపై మోదీ,అమిత్ షా వారు తీసుకునే నిర్ణయమే తుది నిర్ణయమని, ఎవరైనా నిర్ణయం తీసు కున్నా, నేను అది అంగీకరించి, వారికోసం పనిచేస్తానని" అన్నారు.

# అనకాపల్లి జిల్లా జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో జరిగిన ప్రమాదంపై స్పందించిన అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీ.ఎం రమేష్

- పరవాడ ఠాగూర్ ఫార్మా కంపెనీలో విషవాయువు లీక్ అయిన ఘటనపై యాజమాన్యం మీద ఆగ్రహం వ్యక్తం చేసిన అనకాపల్లి ఎం.పీ
- గతంలో జరిగిన ప్రమాదాల నేపథ్యంలో ప్రభుత్వం ముందస్తు ఆదేశాలిచ్చినా కంపెనీల నిర్లక్ష్యవైఖరిపై తీవ్ర అసహనం వ్యక్తం
- చికిత్స పొందుతూ కార్మికుడు మృతిచెందడంపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీ.ఎం రమేష్
- విష వాయువు పీల్చి అస్వస్థతకు గురైన బాధితులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని కిమ్స్ ఆస్పత్రి యాజమాన్యంకు,వైద్యులకు ఆదేశలు జారీ
- పార్లమెంట్ నుండి నేరుగా జిల్లా ఉన్నత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్న అనంతరం ప్రమాదానికి కారణమైన వారిపై, యాజమాన్యం
- నిర్లక్ష్య వైఖరిపై దర్యాప్తు నిర్వహిస్తాం అని తెలియజేసిన అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్.



**అనకాపల్లి జిల్లా, నవంబర్ 27 (ప్రజాక్షేత్రం):**

పరవాడ జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో ఠాగూర్ ఫార్మా కంపెనీలో విషవాయువు ట హైడ్రోక్లోరిక్ ఆమ్లం ఊ లీక్ అయిన ఘటనపై అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీ.ఎం రమేష్ గారు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.పార్లమెంట్ శీతాకాల సమావేశంలో ఉన్న తరుణంలో కొంత సమయం క్రితం ఘటన గురించి తెలిసింది అని వెంటనే జిల్లా అధికారులకు ఫోన్ చేసి పూర్తి వివరాలు తెలుసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.ఉమ్మడి జిల్లాలో జరిగిన ఫార్మా ఘటనలపై ఇప్పటికే అన్నీ కంపెనీ యాజమాన్యాలకు భద్రత గురించి అనేక ఆదేశాలు జారీ చేయడం జరిగింది అని అదేవిధంగా అనకాపల్లి జిల్లా కేంద్రంగా ఫార్మా కంపెనీ ప్రతినిధులతో జిల్లా ఉన్నత అధికారులు తో పలు మార్లు భద్రతా చర్యలు గురించి సమీక్ష సమావేశాలు నిర్వహించినప్పటికీ ఇలాంటి ఘటన పునరావృతం కావడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు.గతంలో జరిగిన ప్రమాదాల నేపథ్యంలో ప్రభుత్వం ముందస్తు ఆదేశాలిచ్చినా కంపెనీల యాజమాన్యం నిర్లక్ష్యవైఖరిపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన అభిజిత్ దాస్(23) అనే కార్మికుడు చికిత్స పొందుతూ కార్మికుడు మృతిచెందడంపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.విష వాయువు పీల్చి అస్వస్థతకు గురైన బాధితులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని కిమ్స్ ఆస్పత్రి యాజమాన్యంకు,వైద్యులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశాము అని ఆసుపత్రి దగ్గరికి స్థానిక నాయకులు వెళ్ళి బాధితుల ఆరోగ్య పరిస్థితి గురించి పర్యవేక్షించి వివరాలు తెలియజేయాలని సూచించామని తెలిపారు.ఘటనపై ఎప్పటికప్పుడు జిల్లా ఉన్నత అధికారులతో ఫోన్ లో మాట్లాడి వివరాలు తెలుసుకుంటున్నాను అని ఠాగూర్ ఫార్మా కంపెనీ మీద కచ్చితంగా సమగ్ర విచారణ జరిపిస్తామన్నారు. ప్రమాదానికి కారణమైన వారిపై, యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిపై పూర్తి దర్యాప్తు నిర్వహించిన అనంతరం ప్రమాద కారకులపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.మృతి చెందిన వ్యక్తికు మరియు అస్వస్థకు గురైన బాధితులకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందజేస్తుందని తెలియజేశారు.

## 27 వార్డుల పర్యటించిన దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖపట్నం, నవంబర్ 27 (ప్రజాక్షేత్రం):**

27 వార్డులో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ స్థానిక జోనల్ కమిషనర్ శివ ప్రసాద్,సిబ్బందితో కలిసి ఉదయం 6 గంటల నుంచి 9:30 గంటల వరకు వార్డులో వివిధ ప్రాంతాలు పర్యటించి ప్రజలు ను వారి సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు ముఖ్యంగా దొండ పర్తిలో నెహ్రూ బజార్ శిథిలావస్థలో ఉన్నందువలన, నూతనంగా నిర్మాణం చేయాలని శ్రీనగర్ కోపరేటివ్ కాలనీ దగ్గర రాజకులకు ఇళ్ళ నిర్మాణం చేపట్టాలని భగత్ సింగ్ నగరలో సచివాలయం ను వేరొక చోటకి తరలించి సామాజిక భవనంను ప్రజా ఉపయోగం మేరకు అందు బాటులో తేవాలనీ శిథిలావస్థలో వున్న మీ సేవా కేంద్రమును ప్రజల కు అందుబాటులో తేవా లని వార్డ్‌లో వున్న గెడ్డలను ఆధునీకరణ చేయాలని, మండా వారి వీధిలో గల ప్రభుత్వ పాఠశాలను మరమ్మతు చర్యలు చేపట్టాలని రోడ్లు నిర్మాణం చేయాలని డ్రైనేజీ వ్యవస్థ సామాజిక భద్రత పెన్షన్ లు, గృహాలు నిర్మాణం మంచినీటి కొలయిలు కొత్త రేషన్ కార్డులు నూతన కొళాయి కనెక్షన్లు వంటి అనేక సమస్యలు ఎమ్మెల్యే దృష్టకి వచ్చాయి అదే విధంగా స్పీడ్ బ్రేకర్స్ ఏర్పా టు చేయాలని తెలియజేశారు ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లా డుతూ వార్డులు ప్రతి పనినీ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు వార్డులో ప్రజల ద్వారా తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు వార్డు పర్యటనలో మళ్ళీ చేస్తామని మళ్ళీ ఇవే సమస్యలు తమ దృష్టికి రాకూడదని అధి కారాలు తెలిపారు కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గొలగాని వీరరావు (బుజ్జి) మాజీ కార్పొరేటర్ రాజు, స్థానిక జనసేన వార్డు అధ్యక్షుడు గుండు సురేష్ బాబు (చంటి)టిడిపి అధ్య క్షులు అల్లూరి సత్యనారాయణ రెడ్డి,బిజెపి అధ్యక్షులు మహేష్,కూటమి శ్రేణులు లక్ష్మి శివ,పివి రమణ, స్థానిక నాయకులు, ప్రభుత్వ సిబ్బంది, జివిఎంసి సిబ్బంది జోనల్ కమిషనర్ శివ ప్రసాద్,సౌత్ జనసేన పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలోమాక్ పోలింగ్..





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 27( ప్రజా క్షేత్రం):**

విదారాబాద్ జిల్లా బంట్వారం మండల ఆదర్శ పాఠశాల లో మాక్ ఎలక్ష న్నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్.ఎం మాట్లాడు తూ.. ఎన్నికల హక్కుల పై విద్యార్థులకు అవగాహన కల్పించడంతోపాటు, ఎన్నికల సరళి,నమోదు, ఎన్నికల ప్రక్రియతో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో మాక్ పోలింగ్ నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

### నిరుపేద కుటుంబానికి ఆరు లక్షల యాభై వేల రూపాయల

## ఎల్ ఓ సి అందించిన ఎమ్మెల్యే జారె



**దమ్మపేట నవంబర్ 27 (ప్రజా క్షేత్రం):**

బంజారా కాలనీ నిరుపేద కుటుంబానికి చెందినబి యేసు గారి పాప కాత్యా యని వినికిడి లోపంతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకొని అత్యవసర ట్రీట్మెంట్ కోసం హైదరాబాద్ ఆసుపత్రికి ట్రీట్మెంట్ కోసం పంపించగా 6,50,000 /- అవసరం అవ్వగా వారి ఆర్థిక పరిస్థితి గమనించి సర్జరీ కోసం అయ్యే పూర్తి మొత్తాన్ని ఎల్ఓసీ మంజూరు చేపించి అట్టి చెక్కును వారికి అందిస్తున్న అశ్వారావు పేట నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా



**దమ్మపేట నవంబర్ 27 (ప్రజాక్షేత్రం):**

అశ్వారావుపేట నియోజకవర్గ BRS పార్టీ ఇంచార్జి,మాజీ MLA మెచ్చా నాగేశ్వరరావు గారు ఈరోజు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు ముందుగా దమ్మపేట(మండలం), లచ్చాపురం(గ్రామం)లో BRS పార్టీ నాయకులు తీరువిధుల ధన్ రాజ్ - సుగుణరాణి దంపతుల కుమారుడి అన్నప్రాసన వేడుకలో పాల్గొనీ ఆశీర్వదించారు అనంతరం అక్కడ ఉన్న వారందరితో ఆత్మీయంగా మాట్లాడుతూ సమయం గడిపారు అనంతరం మల్కారం (గ్రామం)లో నల్లపు వెంకట రమణ గారి పెద్ద కర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్య క్రమంలో వారి వెంట అంకత ఉమా మహేశ్వరరావు,మాజీ సర్పంచ్ లు రూపు సింగ్,చిట్టి బాబు,బత్తుల నాగబాబు,శ్రీరాముల ప్రసాద్, తిరువిధుల జేమ్స్,మురళీ,వెంకటేశ్వరరావు,వీరప్ప,శ్రీను, సోయం బాబు,వేస్లి, సూర్య, తదితరులు ఉన్నారు.

## వాలంటీర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**విశాఖపట్నం, నవంబర్ 27(ప్రజాక్షేత్రం):**

గ్రామ, వార్డు వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించి, బకాయి వేతనాలను చెల్లించాలని, 10 వేల వేతన హామీని నెరవేర్చాలని, జాబ్ చార్ట్ ప్రకటించాలని, అలాగే బలవంతంగా రాజీనామా చేయించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో పెందుర్తి తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు పి.మణి మాట్లాడుతూ, గ్రామ, వార్డు వాలంటీర్ల ఉపాధిని కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. వాలంటీర్లకు బకాయి వేతనాలను వెంటనే చెల్లించాల్సిందిగా, 10 వేల వేతన హామీని నెరవేర్చాలని, వాలంటీర్ల విధి విధానాలను స్పష్టంగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. బలవంతంగా రాజీనామా చేయిం చిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని తెలిపారు. వాలంటీర్లు గా పనిచేస్తున్నవారు ప్రాథమిక విద్యార్హతలు కలిగినవారు మాత్రమే కాకుండా డిగ్రీ పూర్తిచేసినవారిని కూడా కలిగి ఉండటం నిరుద్యోగ సమస్య తీవ్రతను రాష్ట్ర ప్రభుత్వం అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం వారికి కనీస వేతనాలు లేదా పనిగంటలు సరిగ్గా అందించకుండా అవార్డులు, ప్రశంసలతో పరిమితం చేసిందని విమర్శించారు.2024 సార్వత్రిక ఎన్నికల ముందు రాజకీయ ఒత్తిడి కారణంగా వాలంటీర్లపై అన్యాయం జరిగిందని, వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు.




**ముఖ్య డిమాండ్లు:**

1. వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి. 2. బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలి. 3. 10 వేల వేతన హామీని నెరవేర్చాలి. 4. జాబ్ చార్ట్ ప్రకటించాలి. 5. బలవంతంగా రాజీనామా చేయించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలి.ధర్నా అనంతరం పెందుర్తి తాసిల్దార్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బీ.జగన్, జోన్ నాయకులు కే.అప్పలనాయుడు, బీ.రమణి, ప్రభుదేవా మహేష్ రాజు, వాలంటీర్స్ సంఘం నాయకులు రూప, దేవి, సావిత్రి, రత్నకుమారి, ప్రసాద్, రాజశేఖర్, సంతోష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

- 35 వార్డులో ఆయిల్ మిల్ రోడ్డును అభివృద్ధి చేయు నిమిత్తం 35.50లక్షలు
- 39 వార్డ్‌లో పెర్రి రోడ్డు అభివృద్ధి నిమిత్తం 18.50 లక్షలు
- 39 వార్డ్‌లో పాత పోస్ట్ ఆఫీస్ వద్ద అదనపు అంతస్తు నిర్మాణం కొరకు 40. 65 లక్షలుకు శంకుస్థాపన

**విశాఖ, దక్షిణం నవంబర్ 27(ప్రజాక్షేత్రం):**

ఎమ్మెల్యే గౌరవ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ 35వ






వార్డు, 39 వార్డులలో శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 35 వార్డులో ఆయిల్‌మిల్ రోడ్డును అభివృద్ధి చేయు నిమిత్తం 35.50లక్షలు, 39 వార్డ్ లో పెర్రి రోడ్డు అభివృద్ధి నిమిత్తం 18. 50 లక్షలు , 39 వార్డ్ లో పాత పోస్ట్ ఆఫీస్ వద్ద అదనపు అంతస్తు నిర్మాణం కొరకు 40. 65 లక్షలు కు శంకుస్థాపన చేశా రు. ఈ సందర్భంగా నియోజవర్గం లో అన్ని వార్డ్ ల అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. నియోజ కవ ర్గంలో అభివృద్ధి పనులు చేపడ్డడంతో ప్రజలు ఎమ్మెల్యేకి ధన్య వాదాలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్‌లు, కూటమి వార్డు అధ్యక్షులు, కూటమి నాయకులు ,జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీ నుండి టీడీపీ పార్టీలోకి చేరిక..

**విశాఖ తూర్పు, నవంబర్ 27 (ప్రజాక్షేత్రం):**

ఉదయం 11 గంటలకు 15వవార్డు కార్పొరేటర్ అప్పారి శ్రీ విద్య వారి భర్త అప్పారి గిరిబాబు మరియు 23వ వార్డు వైసీపీ కార్పొరేటర్ గుడ్ల విజయసాయి వారి భర్త గుడ్ల సత్యారెడ్డి తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబుగారు మరియు జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీను ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీలు చేరడం జరిగింది. చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చూసి మరియు తూర్పు నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నటువంటి వెలగపూడి రామకృష్ణ బాబు మీద అభిమానం తో పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుం డా కృషి చేస్తామని కార్పొరేటర్లు అన్నారు. వైసీపీ నుండి మూడు



వందల మంది వరకు తెలుగు దేశంపార్టీ కండువాకప్పుకున్నారు.

## బుక్ కీపర్ పై కేసు నమోదు చేసిన ఎస్.ఐ.శేఖర్ రెడ్డి..




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 27 ( ప్రజాక్షేత్రం ):**

వికారాబాద్ జిల్లా మహామ్మదాబాద్ మండలంలోని కాంచనపల్లికి చెందిన పొదుపు సంఘాల సభ్యులు ప్రతినెల బ్యాంకు పొదుపు సంఘపు లోన్ కట్టమని బుక్ కీపర్ కు ఇవ్వగా తాను మాత్రం బ్యాంకు వారికి చెల్లించకుండా తన సొంత అవసరాలను నిమిత్తం వాడుకుంటూ పొదుపు సంఘాల డబ్బులు స్వాహా చేసిన బుక్ కీపర్ పై పొదుపు సంఘాల ఫిర్యాదు మేరకు ఎస్ఐ శేఖర్ రెడ్డి కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

## వికారాబాద్ జిల్లా అదనపు ఎస్పీగా హనుమంతరావు..



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 27( ప్రజా క్షేత్రం):**

వికారాబాద్ జిల్లా అదనపు ఎస్పీగా హనుమంతరావు నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మంగళవారం పోలీస్ శాఖ సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి స్థానంలో అదనపు ఎస్పీగా హనుమంతరావు నియమితులయ్యారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి సమర్థవంతంగా నిధులు నిర్వహించారని నాయకులు,పోలీస్ శాఖవారు కితకిచ్చారు.

## ప్రభుత్వ స్కూల్లో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్..

- బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని ముందస్తు అరెస్టు




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 27( ప్రజా క్షేత్రం):**

నారాయణ పేట జిల్లా మాగనూరు జడ్పీ హై స్కూల్ విద్యార్థుల ఫుడ్ పాయి జన్ వరుస సంఘటనలతో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యం లో బీఆర్ఎస్ నాయకులు ఆందోళన నిర్వహిస్తారన్న అనుమానంతో మంగళ వారం ఉదయం చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని అరెస్టు చేసి కొడంగల్ నియోజ కవర్గం మద్దూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ముందస్తు చర్యల్లో భాగం గా డీఎస్పీ లింగయ్య నేతృత్వంలో భారీగా పోలీసులను మొహరిం పజేశారు.

# రిజర్వేషన్లు వర్గీకరణ తక్షణమే అమలు చెయ్యాలని

# నూతన మండల అధ్యక్షులు బుష్పాక నరేష్ ఎం.ఆర్.పి.ఎస్

- మునుగోడు నియోజకవర్గ నాంపల్లి మండలం ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణను తక్షణమే అమలు చేయాలి. ఎం ఆర్ పి ఎస్
- ఎం.ఆర్.పి.ఎస్, ఎం.ఎస్.పి, ఎం ఎస్ ఎఫ్ అనుబంధ సంఘాల నాంపల్లి మండల కమిటీ ఎన్నిక సమావేశం



**నాంపల్లి నవంబర్ 27(ప్రజాక్షేత్రం)**

నాంపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల మండల కమిటీ ఎన్నిక సమావేశానికి సభాధ్యక్షుడుగా భూషపాక ఏడుకొండలు మాదిగ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగలు హాజరై మాట్లాడుతూ గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ గారి 30 సంవత్సరాల ఉద్యమ ఫలితంగా భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సానుకూల తీర్పుతో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ను సాధించుకోవడం జరిగింది. అయితే ఈ తీర్పు వెలుబడిన వెంటనే అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి గారు ఈ తీర్పును స్వాగతిస్తూ, దేశంలోనే వర్గీకరణను అమలు చేసే మొట్టమొదటి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అవుతుందని మాట్లాడడం జరిగినది అంతే కాకుండా అప్పటికే వెలుబడిన ఉద్యోగ నోటిఫికేషన్లలో వర్గీకరణను అమలు చేస్తామని అవసరమైతే ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొచ్చి ఎటువంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా ఎస్సీ వర్గీకరణను ఆ నోటిఫికేషన్లలో వర్తింప చేస్తామని రేవంత్ రెడ్డి చేసిన మాటలను గుర్తు చేయడం జరిగింది. అయితే ఇంత చక్కటి మాటలు మాట్లాడినా సీఎం రేవంత్ రెడ్డి గారు ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేసి మాదిగలను మోసం చేశాడని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగలను నమ్మించి గొంతు కోసిన దిశగా ప్రయాణిస్తుందన్నారు. కాబట్టి వర్గీకరణను అమలు చేసుకోవడం కోసం గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ గారి సారథ్యంలో మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇక జరగబోయే ఉద్యోగాల భర్తీలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**తదనంతరం మండల కమిటీ ఎన్నిక జరిగింది.**

ఎం.ఆర్.పి.ఎస్ కమిటీ వివరాలు...అధ్యక్షులు:- భూషిపాక నరేష్ మాదిగ అధికార ప్రతినిధి:-జోగు యాదయ్య మాదిగ ప్రధాన కార్యదర్శి:- నారపాక విజయ్ మాదిగ ఉపాధ్యక్షులు:- అక శివ మాదిగ కార్యదర్శి:- కొండ్రపల్లి మహేష్ మాదిగ ఎం.ఎస్.పి వివరాలు...అధ్యక్షులు:- కొండ్రపల్లి సురేష్ మాదిగ అధికార ప్రతినిధి:- బుషిపక శివ ప్రధాన కార్యదర్శి:-బి. లక్షమయ్య గౌరవ సలహాదారులు-భూష్పాక పెద్దలు

**ఎం.ఎస్.ఎఫ్ వివరాలు..**

అధ్యక్షులు:-భూషపాక అంబేద్కర్ మాదిగ ప్రధాన కార్యదర్శి:-కొండ్రపల్లి రమేష్ మాదిగ ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా తిరుమలేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు భూష్పాక రణవీర్ మాదిగా

## పోలీస్ స్టేషన్ ఎదుట మహిళలు ధర్నా



**దమ్మపేట నవంబర్ 27 (ప్రజాక్షేత్రం):**

బుధవారం ఉదయం అరగంట సేపు పాటు హై టెన్షన్ వాతావరణం నెలకొన్నది. దమ్మపేట మండల కేంద్రానికి చెందిన ఫాతిమా అనే మహిళకు కొత్తగూడెంకు చెందిన అజ్మత్ తో పదేళ్ల క్రిందట వివాహం జరిగింది. నెల రోజుల క్రిందట కుటుంబ మనస్పర్థల కారణంగా దమ్మపేటలోని పుట్టింటికి ఫాతిమా చేరింది. గత నెలరోజులుగా మహిళ ఫాతిమా తనకు న్యాయం చేయాలని కోరుతూ దమ్మపేట పోలీస్ స్టేషన్ లో అత్తింటివారి పై ఫిర్యాదు చేసింది. అయినప్పటికీ దమ్మపేట పోలీసులు పట్టించుకోవటం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోలీస్ స్టేషన్ ఎదుట దమ్మపేట పాల్వంచ ప్రధాన రహదారి పై బైఠాయించి కుటుంబ సభ్యులతో కలిసి ధర్నా నిర్వహించింది. ఈ క్రమంలో మహిళ తల్లి మైబు తన ఒంటి పై పెట్రోల్ పోసుకొని ఆత్మ హత్యాయత్నానికి ప్రయత్నించింది. దీంతో అక్కడే ఉన్న మహిళ పోలీసులు వెంటనే గమనించి బాధిత మహిళ తల్లిని సముదాయించే ప్రయ త్నం చేశారు. పోలీసులు బాధిత కుటుంబాన్ని సముదాయించే ప్రయత్నం చేసిన చాలా సేపటి వరకు బాధిత కుటుంబ సభ్యులు రోడ్డు పై కూర్చొని రోదిస్తూ ధర్నా చేస్తూనే ఉన్నారు. ఈ వివాదంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఒత్తిడి కారణంగానే పోలీసులు తమ ఫిర్యాదు లను పట్టించుకోవటం లేదని, పోలీసులు రౌడీ షీటర్లకు ప్రాధాన్యత ఇస్తున్నా రని, తనకు న్యాయం జరగకపోతే ఆత్మహత్య చేసుకుంటారని బాధిత కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో స్పాట్ కు చేరుకున్న దమ్మపేట ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి రాస్తారోకో విరమించాలని, వెంటనే అత్తింటి వారి పై కేసు నమోదు చేస్తానని హామీ ఇవ్వడంతో, కుటుంబ సభ్యులు రాస్తారోకో ను విరమించారు.

## సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టెన్నిస్ (మహిళలు) టోర్నమెంట్ ఎంపికైన ఆంధ్ర మెడికల్ కాలేజ్ విద్యార్థినిలు



**విశాఖపట్నం, మరి 27(ప్రజాక్షేత్రం):**

ఆంధ్ర మెడికల్ కళాశాల విద్యార్థినులు, 2022 బాచ్ కు చెందిన ఆర్. హెమ హర్షిణి మరియు 2024 బాచ్ కు చెందిన ఆర్. దీపిక కీర్తి డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ సైన్సెస్ యూనివర్సిటి తరపున సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టెన్నిస్ (మహిళలు) టోర్నమెంట్ లో పాల్గొనేందుకు ఎంపిక అయ్యారు. ఈ టోర్నమెంట్ 2024 డిసెంబరు 7 నుండి 10 వరకు మనిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, మనిపాల్, కర్ణాటకలో జరుగనుంది. ఈ సందర్భంగా మా ప్రిన్సిపాల్ డాక్టర్ జి. బుచ్చి రాజు మరియు డాక్టర్ ఆర్. సునీల్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ స్పోర్ట్స్ వారు ఆర్. హెమ హర్షిణి మరియు ఆర్. దీపిక కీర్తి ని అభినందించారు. ఇది మెడికల్ విద్యార్థుల కోసం గొప్ప గౌరవం.

## 5రోజులు మిషన్ భగీరథ నీళ్లు బంద్



**ములకలపల్లి నవంబర్ 27 (ప్రజాక్షేత్రం):**

ములకలపల్లి మండలం రామచంద్రాపురం వద్ద సీతారామ ప్రాజెక్టు పనుల కారణంగా గురువారం నుంచి డిసెంబర్ 1 వరకు మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని కార్యనిర్వాహక ఇంజనీర్ సి.నళిని తెలిపారు. అశ్వారావుపేట, దమ్మపేట, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, సత్తుపల్లి మండల ప్రజలకు నీరు రావని అన్నారు. కాబట్టి ప్రజలు సహకరించాలని ఆమె కోరారు.

## పాఠశాలలో తహసీల్దార్ ఆకస్మిక తనిఖీలు


**అన్నపురెడ్డిపల్లి నవంబర్ 27 (ప్రజాక్షేత్రం):**



కొండాయిగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో తహసీల్దార్ రాఘవరెడ్డి ఆకస్మికంగా తనిఖీలు చేశారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ వంట మాస్టర్లు, హెచ్ఎంలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంఈవో స్వర్ణలత, ఎండీవో శ్రీనివాస్ రావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉక్రెయిన్ నుంచి తాండూర్ విద్యార్థి మదిహా ఆనమ్ సేఫ్..

- కేంద్ర మంత్రి సహాకారంతో నేడు ఢిల్లీకి
- కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థి కుటుంబసభ్యులు,బంధువులు



**వికారాబాద్, ప్రతినిధి నవంబర్ 27 ( ప్రజా క్షేత్రం):**

వికారాబాద్ జిల్లా వాసి తాండూర్ పట్టణానికి చెందిన విద్యార్థిని ఆనమ్ బుధవారం భద్రంగా ఢిల్లీకి చేరనుంది . రష్యా - ఉక్రెయిన్ల మధ్య భీకర యుద్ధంలో చిక్కుకున్న విద్యార్థిని సురక్షితంగా సరిహద్దు దాటింది. యుద్ధ దేశం నుంచి సరిహద్దు చేరుకునేందుకు ఆమె నరక యాతన పడినట్లు తెలుస్తోంది. సరిహద్దు దాటిన తరువాత కేంద్ర మంత్రి సహాకారంతో నేడు ఢిల్లీకి వచ్చే అవకాశం ఉంది. వివరాల్లోకి వెళితే. తాండూరు పట్టణం అస్కరీ భాగ్ చెందిన ఫయాజ్ అలీ(రియాజ్ అలీ) కూతురు మదీహా ఆనమ్(23) మెడిసిన్ చదువుల కోసం 2019 లో ఉక్రీయన్ దేశం వెళ్లింది. ప్రస్తుతం ఆమె ఇవానో ఫ్రాన్స్కీ యూనివర్సిటీలో 4 సంవత్సరం చదువుతోంది. ఇటీవలే ఉక్రెయిన్ రష్యాల మధ్య యుద్ధం మొదలు కావడంతో ఆమె అక్కడే చిక్కుకుపోయింది. ఈ క్రమంలో అక్కడి నుంచి స్వస్థలం చేరేందుకు నరక యాతనకు గురయ్యింది. ఉక్రేయిన్ దేశ సరిహద్దును దాటేందుకు 50 మందితో ఓ బస్సులో 24 గంటల పాటు ప్రయాణం చేసి స్లోవాకియా సరిహద్దుకు చేరుకుంది. సరిహద్దులో చేరిన తరువాత భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన హొటల్లో బస చేసింది. 16 మంది తెలుగు విద్యార్థులతో కలిసి బస చేస్తుంది. ఈ విషయం తెలుసుకున్న కేంద్ర మంత్రి కిరణ్ రీజేజూ విద్యార్థులతో కలిసి మాట్లాడారు. బుధవారం రాత్రి వారిని ఢిల్లీకి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. దీంతో ప్రత్యేక విమానంలో తాండూరు విద్యార్థిని మదీహా ఆనమ్ కూడ ఢిల్లీకి చేరుకోనుంది. అక్కడి నుంచి ఆమె తన స్వస్థలానికి చేరుకునే అవకాశం ఉంది. ఈవిషయం తెలిసిన కుటుంభ సభ్యులు భారత ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



## బాల్య వివాహాలపై అవగాహన ర్యాలీ

- ఎంపీడీవో గారి ఆధ్వర్యంలో

**ఓర్వకల్ నవంబర్ 27( ప్రజాక్షేత్రం )**

ఈరోజు ఓర్వకల్ మండలంలో గౌరవ ఎంపీడీవో sir గారి ఆధ్వర్యంలో జెండర్ వ్యతిరేక కార్యక్రమాల్లో భాగంగా మహిళలు ర్యాలీ,సభ్యులందరితో జండర్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. మరియు మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో సార్ గారు మాట్లాడుతూ లింగ వివక్ష పై అవగాహన కల్పించాలని స్త్రీ విద్యను ప్రోత్సహించాలని బాల్య వివాహాలు నిషేధించాలని మూఢనమ్మకాలను లేకుండా అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ గారు, ఇఓఆర్ది సార్, వెలుగు ఏపీఎం, ఏ. ఎన్.ఎమ్,అంగన్వాడీ టీచర్స్,సీసీ, వీవోఏ సిబ్బంది, పాల్గొనడం జరిగింది.



## పెండింగ్లో ఉన్న బిల్లులో తక్షణమే విడుదల చేయాలి

- స్వచ్ఛభారత్ కార్మికులకు తక్షణమే పెండింగ్‌లో ఉన్న 20 నెలల జీతాలను విడుదల చేయాలి



**ఓర్వకల్ నవంబర్ 27 ( ప్రజాక్షేత్రం )**

నేడే ఓర్వకల్లు మండలం లొద్ది పల్లె గ్రామ స్వచ్ఛభారత్ కార్మికులతో కలిసి కలెక్టర్ ఆఫీస్ ఏవో గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న రైతు సంఘం మండల అధ్యక్షులు ఎస్ మధుసూదన్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆనంద రవి మాలిక్ భాష పాల్గొన్నారు ఈ సందర్భంగా జి రామకృష్ణ మాట్లాడుతూ కార్మికులకు 20 నెలలుగా జీతాలు రాకపోతే వారు వారి కుటుంబం ఏ విధంగా జీవించాలని ఆవేదన వ్యక్తం చేశారు స్వచ్ఛభారత్ కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని విమర్శించారు ఒక్క నెల జీతం 1 వ తేదీ పడకపోతేనే ఆందోళన చెందుతారని అన్నారు ఉన్న తాధికారులు ఇలాంటి అట్టడుగున ఉన్న కార్మికులకు సంవత్సరాల తరబడి జీతాలు రావడం లేదంటే ఇంతకంటే సిగ్గుచేటు విషయం ఇంకా ఏదైనా ఉందా అని విమర్శించారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కార్మికులకు 20 నెలల జీతం విడుదల చేయాలని డిమాండ్ చేశారు అనంతరం ఏవో గారు మాట్లాడుతూ సంబంధి అధికారులతో మాట్లాడి సమశ్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## టిపిటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మర్పల్లి లక్ష్మయ్య యాదవ్



**కొండాపూర్ ప్రజాక్షేత్రం నవంబర్ 27**

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మర్పల్లి లక్ష్మయ్య యాదవ్ ఎన్నికయ్యారు. హైదరాబాద్ లో జరిగిన టిపిటీఎఫ్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జడ్.పి. హెచ్. ఎస్. ఆనంతసాగర్ లో విధులు నిర్వహిస్తున్న లక్ష్మయ్య యాదవ్ గతంలో టిపిటీఎఫ్ జిల్లా అధ్యక్షులుగా పనిచేశారు. లక్ష్మయ్య యాదవ్ ఎన్నిక పట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్, జిల్లా ఉపాధ్యక్షులు విజయ భాస్కర్, మర్రి ప్రశాంతి, మల్లికార్జున్, జిల్లా కార్యదర్శి అశోక్ కుమార్, జగన్నాథం, కిష్టయ్య, పుండరీకం, రవికుమార్, కొండాపూర్ ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, సదాశివపేట అధ్యక్షులు శివశంకర్ లు శుభాకాంక్షలు తెలియజేశారు. లక్ష్మయ్య యాదవ్ మాట్లాడుతూ, ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, విద్యా వ్యవస్థ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, కామన్ స్కూల్ విద్యావిధానం కోసం, పేదలకు ఉచిత న్యాయమైన విద్య అందే వరకు, ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేస్తానని తెలియజేశారు. అలాగే మోడల్ స్కూల్స్, కెజిబివి మరియు రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఉన్న సమస్యల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తానని తెలియజేశారు.

## వికారాబాద్ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం..

- బి ఆర్ ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్.



**వికారాబాద్,ప్రతినిధి నవంబర్ 27( ప్రజాక్షేత్రం):**

వికారాబాద్ మున్సిపల్ లోని 34 వార్డులో వీధి దీపాలు లేక వార్డు ప్రజలు ఎంతగానో ఇబ్బంది పడుతున్నారని ఆవేదం వ్యక్తం చేశారు. మరియు మాన్ హోల్ కవర్స్ మరమ్మతులు వెంటనే చేయాలని వినతి పత్రం ఇచ్చారు.

## 100కి వచ్చే కాల్స్‌ని నిర్లక్ష్యం చేయవద్దు. ఎస్ పి ఆదేశం..

**వికారాబాద్, ప్రతినిధి నవంబర్ 27( ప్రజా క్షేత్రం):**



డయల్ 100కి వచ్చే కాల్స్ ను నిర్లక్ష్యం చేయకుండా రిసీవ్ చేసుకోని ప్రజల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ నారా య ణరెడ్డి పోలీస్ అధికారులకు సూచించారు. బుధవారం వికారాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి జిల్లా పోలీస్ అధికారు లతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసులు పరిష్కరించాలనిఉన్నారు.

## రంజోల్ గురుకుల కళాశాలలో బచ్ పన్ బచావో కార్యక్రమం,,,!



సంగారెడ్డి జిల్లా నవంబర్ 28 (ప్రజాక్షేత్రం)

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం లోని జహీరాబాద్ మునిసిపల్ పరిధిలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ వారి ఆధ్వర్యంలో రంజోల్ గురుకుల కళాశాలలో బచ్ పన్ బచావో కార్యక్రమం ప్యానెల్ అడ్వకేట్ రుద్రయ్య స్వామి, న్యాయవాది రాఘవేంద్ర నాయక్ సంయుక్తంగా నిర్వహించడం జరిగింది. న్యాయవాదులు విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బాల్య వివాహ నిరోధక చట్టం, సైబర్ క్రైం గురించి వివరించారు. బాల్య వివాహ బాధితులు, బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే స్థానిక తహసీల్దార్ లేదా స్థానిక పోలీస్ అధికారికి లేదా మండల లీగల్ సర్వీసెస్ కార్యాలయంలో గాని లేదా 1098 కి ఫోన్ ద్వారా తెలుపవచ్చని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యాంగా ఉంచబడతాయని తెలియజేసారు. బాల్య వివాహ నిరోధకత పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సృజన, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## టిటిడి మాజీ సభ్యుడిని కలిసిన మరకత శివాలయ ఆల్ ఇండియా చైర్మన్ దయాకర్ స్వామి




శంకర్ పల్లి నవంబర్ 27 (ప్రజాక్షేత్రం):

యుగ తులసి ఫౌండేషన్ చైర్మన్, టిటిడి మాజీ సభ్యుడు కే శివకుమార్ ని బుధవారం మరకత శివాలయ ఆల్ ఇండియా చైర్మన్ దయాకర స్వామి మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో కే శివ కుమార్ అందించబోయే స్వామికి స్వచ్ఛమైన నెయ్యితో తయారు చేసే లడ్డూల, నిత్యం అందించే కైంకర్యం ప్రజెంటేషన్ ను ఆయన దయాకర్ స్వామి చేతుల మీదుగా అందుకని తిరుమల బయలుదేరుతున్నారు. శివుని ఆశీస్సులతో కేశివ కుమార్ సంకల్పం నెరవేరుతుందని దయాకర్ స్వామి తెలిపారు.

## గుత్తి ఆనంద్ ఇంట అయ్యప్ప స్వాముల దీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలే యాదయ్య



శంకర్ పల్లి నవంబర్ 27(ప్రజాక్షేత్రం):

శంకర్ పల్లి మండల పరిధిలోని కొండకల్ గ్రామానికి చెందిన గుత్తి ఆనంద్, బుధవారం తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి అయ్యప్ప స్వాములకు బీక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొన్నారు. తదుపరి యాదయ్య ను గుత్తి ఆనంద్ శాలువాతో సన్మానించారు. అనంతరం భక్తులంతా అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా, కాలే యాదయ్య మాట్లాడుతూ, హిందూ సాంప్రదాయాలను పాటిస్తూ భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించాలని అభిప్రాయపడినారు. ఈ కార్యక్రమంలో కాలే యాదయ్య, కొండకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామలక్ష్మణ్, గ్రామ మాజీ సర్పంచ్ కాశీనాథ్ గౌడ్, గుత్తి పాండ్రయ్య,గుత్తి వెంకన్న ,గుత్తి ఆనంద్ కుటుంబ సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## పురుగుల మందు డబ్బాలతో నిరసన..

- దిలావపూర్‌లో ఉద్రిక్తత



ప్రజాక్షేత్రం వెబ్‌డెస్క్: నిర్మల్

నిర్మల్ జిల్లా దిలావపూర్‌లో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఇథనాల్ పరిశ్రమకు వ్యతిరేకంగా నిర్మల్- భైంసా హైవేపై స్థానికులు రెండో రోజూ ఆందోళన కొనసాగించారు. మహిళలు పురుగుల మందు డబ్బాలతో నిరసనలో పాల్గొన్నారు. కొందరిని ముందస్తు అరెస్టు చేయడంతో పోలీసులపై ఆందోళనకారులు రాళ్లు విసిరారు. ఇథనాల్ పరిశ్రమ అంశాన్ని ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. జిల్లా కలెక్టర్ వచ్చే వరకు తమ నిరసన కొనసాగుతుందని తేల్చి చెప్పారు. కలెక్టర్ రాకపోతే ఇక్కడే పురుగుల మందు తాగి చనిపోతామని హెచ్చరించారు.

# అదానీ దేశం పరువు తీస్తే... జగన్ రాష్ట్ర పరువు తీశారు : షర్మిల

- రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసిన షర్మిల
- జగన్-అదానీ విద్యుత్ డీల్ పై విచారణ చేయించాలని విజ్ఞప్తి
- డీల్ రద్దు చేయాలని డిమాండ్



అమరావతి నవంబర్ 27 (ప్రజాక్షేత్రం):

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల బుధవారం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కలిసి జగన్-అదానీ విద్యుత్ డీల్ పై వినతి పత్రం అందించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన విద్యుత్ కొనుగోళ్లు, రూ. 1,750 కోట్ల ముడుపుల వ్యవహారంపై విచారణ జరిపించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని గవర్నర్ ను కోరారు. ఈ విద్యుత్ డీల్... అదానీకి లాభం-రాష్ట్ర ప్రజలకు పెనుభారం అని షర్మిల అభివర్ణించారు. ప్రపంచం మొత్తం ఈ ముడుపుల గురించే చర్చించుకుంటోందని, అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రం పరువుపోయిందని షర్మిల పేర్కొన్నారు. అదానీ దేశం పరువు తీస్తే, జగన్ రాష్ట్ర పరువు తీశారని విమర్శించారు. ఈ స్కాంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) వేయాలని జాతీయ కాంగ్రెస్ కోరిందని, రాష్ట్రంలో కూడా దీనిపై దర్యాప్తు చేయాలని, అదానీతో ఒప్పందాన్ని రద్దు చేయాలని ఏపీసీసీ డిమాండ్ చేస్తోందని షర్మిల స్పష్టం చేశారు. "ఒక యూనిట్ రూ. 1.99కి లభ్యమయ్యే విద్యుత్ ను రూ. 2.49కి కొనుగోలు చేశారు. ఈ ధరకు అన్ని చార్జీలు కలిపితే ఒక యూనిట్ విద్యుత్ ధర రూ. 5 దాటిపోతుంది. ఈ ధర ప్రకారం పాతికేళ్లకు ఒప్పందం కుదుర్చుకున్నారంటే... ఈ తరాన్ని మాత్రమే కాదు, రాబోయే తరాన్ని కూడా తాకట్టు పెట్టినట్టే... లక్షల కోట్ల ప్రజల సొమ్మును అదానీకి దోచిపెట్టినట్టే! ఇదో పెద్ద స్కాం అంటూ నాడు విపక్షంలో ఉన్న టీడీపీ ఆందోళనలు కూడా చేసింది. ఆ ఒప్పందాలు రద్దు చేయాలని డిమాండ్ చేసింది. కానీ, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక మాత్రం టీడీపీ ఆ డీల్ గురించి మౌనం దాల్చింది. జగన్-అదానీ డీల్ పై ఎందుకు సైలెంట్ అయ్యారని చంద్రబాబును అడుగుతున్నా. ఎవరికి భయపడుతున్నారు... అదానీకా, మోదీకా చర్యలకు ఎందుకు వెనుకంజ వేస్తున్నారు అదానీతో ఏమైనా ములాఖత్ అయ్యారా?" అంటూ షర్మిల ప్రశ్నించారు.

## పరిశుద్ధ కార్మికులకు స్వెటర్లు పంపిణీ

- కాంగ్రెస్ నాయకులు హన్నాన్ జావిద్



సంగారెడ్డి జిల్లా నవంబర్ 28 (ప్రజాక్షేత్రం)

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్. నియోజకవర్గం లోని కోహిర్ మండలం సేవ చేయడంలోనే సంతృప్తి ఉందని, తాము సంపాదించే సంపాదనలో కొద్దీ మొత్తం నిరుపేదల కనీస అవసరాల కోసం వెచ్చించినప్పుడే మనకు నిజమైన సంతృప్తి అని, కోహిర్ మేజర్ గ్రామ పంచాయతీ కార్మికులు ప్రతిరోజు ఉదయం చలిలో పారిశుధ్య పనులు చేస్తూన్న విషయాన్ని గమనించి కోహిర్ నాయకులు అబ్దుల్ హన్నాన్ జావిద్ ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని చెప్పట్టడంపై అభినందిస్తున్నానని కోహిర్ మండల ఎంపీడీఓ భారతి అన్నారు. అనంతరం హన్నాన్ జావిద్ తో కలిసి కార్మికులకు స్వేటర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి ప్రతినిధి హన్నన్ జావిద్ మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం పంచాయతీ కార్మికులు పొగమంచు, చలిలో ఇంటింటికి తిరిగి పారిశుధ్య పనుల్లో భాగమైన చెత్త సేకరణ, మురికి కాలువల శుభ్రత చేపట్టే కార్మికులకు చలి బాధ నుంచి దూరం చేయాలనే ఉద్దేశంతో స్వేటర్ల పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు షేక్ జావిద్, మీర్ మూజఫ్ఫర్ అలీ, మజీద్ ఇంజినియర్, సర్వర్ ఫిర్దోస్, ఫైసల్ ఖురేషి, అన్సర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీని కలిసిన తెలంగాణ బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు

- మోదీని కలిసిన వారిలో కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్
- మోదీతో కాసేపు ముచ్చటించిన ప్రజాప్రతినిధులు
- రాజాసింగ్ భుజం తట్టిన ప్రధానిమోదీ



ఢిల్లీ నవంబర్ 27 (ప్రజాక్షేత్రం):

ప్రధాని నరేంద్రమోదీని తెలంగాణ బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు కలిశారు. వారితో పాటు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కూడా ఉన్నారు. వారు ప్రధాని మోదీకి శాలువా కప్పి సత్కరించారు. ఎంపీలను, ఎమ్మెల్యేలను ప్రధాని ఆప్యాయంగా పలకరించారు. వారితో వివిధ అంశాలపై మాట్లాడారు. ప్రధానిని కలిసిన వారిలో ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్, రఘునందన్ రావు, ధర్మపురి అర్వింద్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, గోడం నగేశ్, ఎమ్మెల్యేలు రాజాసింగ్, కాటిపల్లి వెంకటరమణారెడ్డి తదితరులు ఉన్నారు. మోదీ ఈ సందర్భంగా రాజా సింగ్ ను తన దగ్గరకు పిలిచి భుజం తట్టారు.

## ఆర్మూర్ మున్సిపాలిటీలో ఆగని అవినీతి





నిజామాబాద్ నవంబర్ 27 (ప్రజాక్షేత్రం):

ఆర్మూర్ మున్సిపాలిటీలో అవినీతి అక్రమాలు ఏమాత్రం ఆగట్లేదు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమ ఇంటినంబర్ల జారీపై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా కొత్తగా అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. తాజాగా మున్సిపల్ కమిష నర్, మేనేజర్ మధ్య పరస్పర అవినీతి ఆరోపణలు చేసుకోవడం ఇందుకు బలం చేకూరుస్తుంది. మేనేజర్ ఇన్‌ఛార్జి కమిషనర్‌గా ఉన్న సమయంలో ఇంటినంబర్ల కేటాయింపుల్లో పెద్దఎత్తున అక్రమాలు జరిగినట్లు ఆరోపణలున్నాయి. ప్రధానంగా అసైన్డ్, ప్రభుత్వ స్థలాలకు ఇంటి నంబర్లు జారీచేశారు. తదనంతరం కొన్నింటిని తొలగించినప్పటికీ ఇంకా వందల సంఖ్యలో అలాగే ఉన్నాయని తెలుస్తోంది. ఫలితంగా అక్రమార్కులు లబ్ధి పొంది ప్రభుత్వ స్థలాల్లో భారీ భవంతులు, ఇళ్లను నిర్మించుకున్నారు. ఇదే విషయమై మేనేజర్, కమిషనర్ వద్ద వాగ్వాదం జరిగింది. ఇదే సమయంలో మేనేజర్ సైతం కమిషనర్‌పై పలు ఆరోపణలు చేసినట్లు సమాచారం. కారు ఈఎంఐతో పాటు డ్రైవర్ జీతం ఎక్కడి నుంచి చెల్లిస్తున్నారో తనకు తెలుసునని ఎక్కడెక్కడి నుంచి వాటాలు.. ఎంతెంత వసూలు చేశారో పూర్తి ఆధారాలు ఉన్నా యని మేనేజర్ బహిరంగంగా ఆరోపణలు చేయడం చర్చకు దారి తీసింది. కాగా మేనేజర్‌ను సీడీఎంఏకు సరెండర్ చేసి చేతులు దులుపుకున్నారు. అయితే కమిషనర్‌పై వచ్చిన ఆరోపణల విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. అధికార కాంగ్రెస్ నేత అండదండలు ఉండడంతో మున్సిపల్‌లో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని ప్రచారం జరుగుతోంది. కాగా అతిత్వరలో పాలకవర్గం గడువు ముగియనుందని ఆ తర్వాత తన పెత్తనమే నడుస్తుందని చెబుతూ సిబ్బందిని ఉన్నతాధికారి గుప్పిట్లోకి తీసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే పలు వివాదాల్లో ఒకరిద్దరు ప్రైవేట్ సిబ్బందిని నియమించుకుని అనధికారికంగా పర్యవేక్షణ చేయిస్తున్నట్లు సమాచారం. ఈ వివాదంపై కౌన్సిలర్ల తో పాటు మున్సిపల్ సిబ్బంది అసంతృప్తితో ఉన్నట్లు తెలిసింది.

## రంజోల్ పాలిటెక్నిక్ ఎన్.సి.సి 76 దినోత్సవ వేడుకలు,,,!






సంగారెడ్డి జిల్లా నవంబర్ 28 (ప్రజాక్షేత్రం)

జహీరాబాద్ నియోజకవర్గం లోని మునిసిపల్ పరిధిలో ఉన్న రంజో ల్ శ్రీ సంగమేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎన్‌సిసి విద్యార్థులు ఎన్ సిసి దినోత్సవం సందర్భంగా నవంబర్ 21 నుండి 26వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు 1వ రోజు చెట్ల పెంపకం 2వ రోజు వ్యర్థ పదార్థాల నిర్వహణ 3వ రోజు అనాథాశ్రమ సందర్శన 4వ రోజు రక్త దాన శిబిరంలో చివరి ఎన్‌సిసి పాట ఎన్,సి,సి ప్రతిజ్ఞతో ఎన్‌సిసి, దినోత్సవ వేడుకలు ముగుస్తాయి కళాశాల విద్యార్థులు రంజోల్ పరిసర ప్రజలు 29 యూనిట్ల రక్తాన్ని దానం చేసినట్లు ప్రిన్సిపాల్ డా.సువర్ణ లత ఎన్.సీ.సీ, ఏ.ఎన్.ఓ అధికారి లెఫ్టినెంట్ కె.సంతోషి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని నిరుపేదలకు వెంటనే డబల్ బెడ్ రూము ఇల్లు మంజూరు చేయాలి

- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు




శేరిలింగంపల్లి నవంబర్ 27(ప్రజాక్షేత్రం):

గత ప్రభుత్వంలో డబల్ బెడ్ రూములు ఇస్తామని ఇప్పటివరకు ఎవరికీ ఇవ్వలేదు.... కొత్తగా ఎన్నుకోబడ్డ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పేరుతో డబల్‌బెడ్ రూములు ఇస్తామని ఎలక్షన్లో హామీ ఇవ్వడం జరిగింది ప్రభుత్వం ఏర్పడి 10నెలలు గడుస్తున్నప్పటికీ. ఈ ప్రభుత్వం ఎవరికి ఇండ్లు ఇవ్వలేదు. నియోజకవర్గం లో ఇల్లు లేని నిరుపేదల 1200 మంది జాబితా తో కూడినటువంటి లీస్టును కలెక్టర్ మరియు నియోజకవర్గ ఎమ్మెల్యే గాంధీ ఎమ్మార్వో కు ఇవ్వడం జరిగింది తక్షణమే వీరికి ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని రంగారెడ్డి జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి మండల కార్యదర్శి టి.రామకృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వం మాట తప్పింది ఈ ప్రభుత్వమైనా మాట నిలబెట్టుకోవాలి. అని తక్షణమే వీరికి ఇల్లు మంజూరు చేయకపోతే తహసిల్దార్ కార్యాలయం ముందు వంటావార్పు కార్యక్రమాన్ని చేపడతాం అని ఇండ్లు ఇచ్చేవరకు పోరాడుతూనే ఉంటామని అన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇవ్వని పరిస్థితి ఉంటే ప్రభుత్వ భూమిలో భూ పోరాటానికి సిద్ధం అవ్వాలని కార్యకర్తలను కోరారు.ఈ కార్యక్రమంల సిపిఐ జిల్లా సమితి సభ్యులు కే చందు యాదవ్. దళిత హక్కుల పోరాట సంఘం జిల్లా కార్యదర్శి కె వెంకటస్వామి. కే సుధాకర్ ప్రజానాట్యమండలి జెట్టి శ్రీనివాస్ ఎస్ కొండలయ్య ఎం వెంకటేష్ కె శివకుమార్. బి నారాయణ కృష్ణ చంద్రమ్మ కే.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాక్షేత్రం




## మార్వల్ క్వీన్‌లా రాశీ ఖన్నా స్టైల్!



అవును.. చూస్తుండగానే ఎంత మార్పు తెలుగు సినీపరిశ్రమలో దశాబ్ధం కెరీర్‌ని విజయవంతంగా రన్ చేసిన రాశీ ఖన్నా తమిళం, హిందీలోను నటిస్తోంది. ఇటీవల రాజ్ అండ్ డీకే వెబ్ సిరీస్ 'ఫర్జీ'లో నటించాక ఇమేజ్ మరింత పెరిగింది. చూస్తుండగానే రాశీ హాలీవుడ్‌కి జంప్ అయ్యేట్టే ఉంది. రోమ్ వెళితే రోమన్‌లా ఉండాలని భావించిందో ఏమో కానీ, ఇప్పుడు గెటప్ మొత్తం మార్చేసింది ఈ దిల్లీ బ్యూటీ. చూస్తుండగానే సూపర్ ఉమెన్ గా మారింది. ఈ లుక్కు చూడగానే యాక్షన్ క్వీన్ ని తలపిస్తోంది. రాశీ స్టన్నర్ లుక్ ప్రస్తుతం ఇంటర్నెట్ లో డిబేటబుల్ గా మారింది. ప్రొఫెషనల్ ఫోజ్ ఎరా.. ఆల్వేస్ ఆన్ డ్యూటీ! అంటూ ఈ ఫోటోషూట్ ని షేర్ చేసింది రాశీ. ఈ బ్యూటీ డిజైనర్ దుస్తుల ఎంపిక రియల్లీ ఇంప్రెస్సివ్! అంటూ పొగిడేస్తోంది యూత్. ఇంతకుముందు వంగపువ్వు రంగు ఫ్రాకులో గుబులు రేపిన రాశీ ఇటీవల ఫోటోషూట్ల పరంగా అంతకంతకు వేడి పెంచేస్తోంది. ప్రియాంక చోప్రా, సమంత బాటలోనే ఈ అమ్మడు కూడా కొత్తగా ప్లాన్ చేస్తోందని అర్ధమవుతోంది. మార్వల్ క్వీన్ లా ఉంది.. రాశీ ఒకవేళ హాలీవుడ్ కి జంప్ అవుతుందేమో! అంటూ అభిమానులు జోష్ ఫుల్ గా కామెంట్ చేస్తున్నారు. ఇటీవలే విడుదలైన ది సబర్మతి రిపోర్ట్ వెబ్ సిరీస్ కి విమర్శల ప్రశంసలు దక్కాయి. ఇందులో రాశీఖన్నా నటనకు మంచి పేరొచ్చింది. తదుపరి సినిమాల గురించి ప్రకటిస్తుందేమో వేచి చూడాలి

## మరో స్టార్ హీరోకి జోడీగా శ్రీలీల



పుష్ప 2 సినిమాలో అల్లు అర్జున్‌తో కలిసి కిస్సిక్ ఐటెం సాంగ్‌కి డాన్స్ చేసిన ముద్దుగుమ్మ శ్రీలీల ప్రస్తుతం దేశం మొత్తం ఊపేస్తోంది. రెండు రోజుల్లోనే ఏకంగా 50 మిలియన్‌ల వ్యూస్‌ను సొంతం చేసుకున్న కిస్సిక్ పాటతో శ్రీలీల ఒక్కసారిగా పాన్ ఇండియా స్టార్ హీరోయిన్‌గా మారి పోయింది. ప్రస్తుతం శ్రీలీల టాలీవుడ్‌లో రెండు సినిమాలు చేస్తోంది. కోలీవుడ్‌లో తాజాగా ఈమె కొత్త సినిమాకు కమిట్ అయింది. ఇటీవల విడుదల అయిన అమరన్ సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా నిలిచిన శివ కార్తికేయన్ హీరోగా సుధా కొంగర దర్శకత్వంలో ఒక భారీ సినిమా రూపొందబోతున్న విషయం తెల్సిందే. ఇటీవలే ఆ సినిమా అధికారిక ప్రకటన వచ్చింది. శివ కార్తికేయన్ 'అమరన్' సినిమాతో ఏకంగా రూ.300 కోట్ల క్లబ్‌లో చేరాడు. నాలుగో వారంలోనూ సినిమా భారీ వసూళ్లు సొంతం చేసుకుంటున్న నేపథ్యంలో శివ కార్తికేయన్ క్రేజ్ ఏ స్థాయిలో పెరిగిందో అర్థం చేసుకోవచ్చు. తమిళనాట స్టార్ హీరోల సరసన నిలిచిన శివ కార్తికేయన్ ప్రస్తుతం మురుగదాస్ దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నాడు. ఆ సినిమా షూటింగ్ ప్రారంభం అయ్యిందని సమాచారం అందుతోంది. వచ్చే ఏడాదిలో సుధా కొంగర దర్శకత్వంలో ఒక ఛారిత్రాత్మక నేపథ్యంలోని సినిమాను శివ కార్తికేయన్ చేయబోతున్నాడు. ఆ సినిమాలో హీరోయిన్‌గా శ్రీలీలను ఎంపిక చేయడం జరిగిందని తమిళ మీడియా వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ఈ ఏడాది ఆరంభంలో మహేష్ బాబుతో కలిసి గుంటూరు కారం సినిమాతో వచ్చిన శ్రీలీల కాస్త బ్రేక్ తీసుకుంది. పుష్ప 2 సినిమాలో ఐటెం సాంగ్ చేయడం ద్వారా మళ్లీ పుంజుకుంది. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న సినిమాల్లో శ్రీలీలకు ఛాన్స్ దక్కింది. ఇప్పుడు అమరన్ స్టార్‌తో శ్రీలీలకు ఛాన్స్ దక్కడంతో ఆమె స్థాయి మరింతగా పెరిగినట్లు అయింది. ముందు ముందు ఈ అమ్మడు మరిన్ని టాలీవుడ్, కోలీవుడ్ సినిమాల్లో నటించే అవకాశాలు ఉన్నాయని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. ఈ ఏడాది కాస్త జోరు తగ్గించిన శ్రీలీల వచ్చే ఏడాది అర డజను సినిమాలతో వచ్చే అవకాశాలు ఉన్నాయట. ప్రస్తుతం శ్రీలీలకు టాలీవుడ్, కోలీవుడ్ నుంచి వరుసగా ఆఫర్లు వస్తున్నాయి. అయితే వచ్చిన ప్రతి ఆఫర్‌ను ఈ అమ్మడు కమిట్ కాకుండా తక్కువ సినిమాలను మాత్రమే చేస్తుంది. ఒక వైపు చదువుకుంటూ మరో వైపు సినిమాలు చేస్తోందట. చదువు కోసం ఇటీవల కొన్ని సినిమా ఆఫర్లను తిరస్కరించిందనే వార్తలు వచ్చాయి. మొత్తానికి శ్రీలీల జోరు వచ్చే ఏడాది ఓ రేంజ్‌లో ఉండబోతుంది అనేందుకు సాక్ష్యంగా కిస్సిక్ పాట ఉండబోతుందని ఆమె ఫ్యాన్స్‌తో పాటు సినీ వర్గాల వారు, విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## యాక్షన్ మాత్రమే కాదు.. బుచ్చి బ్యాలెన్స్ చేసే ప్లాన్..!

ఉప్పెనతో తొలి సినిమానే బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న దర్శకుడు బుచ్చి బాబు తన రెండో సినిమాను గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తో చేస్తున్న విషయం తెలిసిందే. గేమ్ ఛేంజర్ తర్వాత చరణ్ చేస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాలో జాన్వి కపూర్ హీరోయిన్ గా సెలెక్ట్ అయ్యింది. స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం మైసూర్ లో జరుగుతుంది. సినిమాకు సంబంధించిన కొన్ని ఇంపార్టెంట్ సీన్స్ షూట్ చేస్తున్నారు.ఐతే ఈ సినిమా విషయంలో అన్నిటినీ బ్యాలెన్స్ చేసేలా యాక్షన్ తో పాటు కామెడీ కూడా ఉండాలని చూస్తున్నాడు బుచ్చి బాబు. అందుకే ఈ సినిమాలో ప్రస్తుతం సూపర్ ఫాం లో ఉన్న స్టార్ కమెడియన్ సత్యని తీసుకున్నారు. యువ హీరోల సినిమాల్లో తన కామెడీతో సినిమాకు సక్సెస్ అందిస్తున్న సత్య ఆర్సీ 16 సినిమాలో ఛాన్స్ దక్కించుకోవడం లక్కీ అని చెప్పొచ్చు. ఉప్పెన సినిమాలో బుచ్చి బాబు కేవలం కథ పరంగా స్క్రీన్ ప్లే రాసుకుంటూ వెళ్లాడు.చరణ్ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించాల్సి ఉంటుంది. అందుకే సినిమాలో యాక్షన్ తో పాటు ఎంటర్టైనింగ్ కోసం సత్యని తీసుకున్నట్టు తెలుస్తుంది. బుచ్చి బాబు ఈ సినిమాను అనుకున్న టైం లో పూర్తి చేసేలా ప్లాన్ చేస్తున్నారు. అందుకే పర్ఫెక్ట్ షెడ్యూల్ వేసుకుని వెళ్తున్నాడు. గేమ్ ఛేంజర్ రిలీజ్ హంగామా కోసం చరణ్ కొద్దిరోజులు ఆ సినిమాకు కేటాయిస్తాడు.ఆఫ్టర్ గేమ్ ఛేంజర్ రిలీజ్ చరణ్ కూడా పూర్తిస్థాయిలో ఈ సినిమాకు టైం ఇవ్వనున్నాడు. ఈ సినిమా కోసం రాం చరణ్ మేకోవర్ సూపర్ గా ఉంటుందని అంటున్నారు. గ్లోబల్ లెవెల్ ఆడియన్స్ ని టార్గెట్ చేస్తూ తెరకెక్కిస్తున్న



ఈ సినిమా ప్లానింగ్ మాత్రం ఒక రేంజ్ లో ఉంది. మరి మెగా ఫ్యాన్స్ కోరుకునే మాస్ ట్రీట్ అందించేలా ఆర్సీ 16 వస్తుందా లేదా అన్నది చూడాలి. ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా తెరకెక్కించే ప్లానింగ్ లో ఉన్నారు. ఏ.ఆర్ రహమాన్ మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమా 2026 లో రిలీజ్ ఉంటుందని టాక్. చరణ్ ఈ సినిమా తర్వాత సుకుమార్ డైరెక్షన్ లో సినిమా లాక్ చేసుకున్నాడు. గురు శిష్యులతో వరుస సినిమాలు చేస్తూ మెగా మేనియా చూపించాలని ఫిక్స్ అయ్యాడు చరణ్.

## పుష్ప 2 చూసిన అల్లు అరవింద్ టాక్ ఏంటంటే?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మోస్ట్ అవైటెడ్ మూవీ 'పుష్ప 2'పైన దేశ వ్యాప్తంగా క్రేజ్ నెలకొని ఉంది. ముఖ్యంగా నార్త్ ఇండియాలో అయితే భారీ అంచనాల మధ్య ఈ చిత్రం రిలీజ్ అవుతోంది. కచ్చితంగా మొదటి రోజే ఈ సినిమా రికార్డ్ స్థాయి వసూళ్లు అందుకోవడం గ్యారెంటీ అనుకుంటున్నారు. ఈ మూవీ డిసెంబర్ 5న వరల్డ్ వైడ్ గా రిలీజ్ కాబోతోంది. ఒక రోజు ముందుగానే డిసెంబర్ 4న యూఎస్ లో పుష్ప 2 ప్రీమియర్స్ పడబోతున్నాయి. అలాగే తెలుగు రాష్ట్రాలలో కూడా ఈ మూవీ స్పెషల్ బెన్ ఫిట్ షోలు వేయడానికి మేకర్స్ సిద్ధం అవుతున్నారు. పర్మిషన్స్ కూడా లభించే అవకాశం ఉందని అనుకుంటున్నారు. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు ఇండస్ట్రీకి సానుకూలంగానే ఉన్నాయి. అందుకే ప్రొడ్యూసర్స్ కూడా పెద్దగా టెన్షన్ లేకుండా ఉన్నారనే మాట వినిపిస్తోంది. ఈ మూవీ ప్రమోషన్స్ చాలా అగ్రెసివ్ గా చేస్తున్నారు. ఇప్పటికే పాట్నా, చెన్నైలో ఈవెంట్స్ జరిగాయి. త్వరలో హైదరాబాద్ లో ప్రీరిలీజ్ ఈవెంట్ జరగబోతోంది. ఇదిలా ఉంటే ఈ సినిమాపైన ఇప్పటి వరకు పాజిటివ్ బజ్ ఉంది. మూవీ నుంచి వచ్చిన ట్రైలర్, సాంగ్స్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా రిలీజ్ అయిన ఐటెం సాంగ్ కి ఊ అంటావాతో పోలిస్తే కొంత హైప్ తక్కువగా ఉన్నా కూడా రికార్డ్ స్థాయిలో వ్యూవ్స్ సొంతం చేసుకుంది. ప్రీరిలీజ్ ఈవెంట్ తర్వాత మూవీపైన మరింత హైప్ పెరగడం ఖాయం అనుకుంటున్నారు. ఓవర్సీస్ లో ఇప్పటికే ప్రీమియర్ షోలకి అడ్వాన్స్ బుకింగ్స్ జరుగుతున్నాయి. పబ్లిక్ నుంచి ఈ అడ్వాన్స్ బుకింగ్స్ కి మంచి రెస్పాన్స్ వస్తోంది. ఇండియాలో ఎప్పుడు అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేస్తారా అని ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమాని నిర్మాత అల్లు అరవింద్ వీక్షించారంట. సినిమా చూసిన తర్వాత ఆయన చాలా హ్యాపీగా ఫీల్ అయినట్లు టాక్ వినిపిస్తోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు ఈ మూవీ తొలిసగం



ఎమోషనల్ డ్రామాతో ఉంటుందంట. సెకండ్ హాఫ్ కంప్లీట్ యాక్షన్ ప్యాక్డ్ ఎలిమెంట్స్ తో పవర్ ఫుల్ గా ఉండబోతోందని టాక్. సినిమాలో సుకుమార్ మంచి ఎమోషనల్ డ్రామాని నడిపించాడని, ప్రతి ఒక్కరికి ఇది కనెక్ట్ అవుతుందని అనుకుంటున్నారు. ఇంటర్వెల్ బ్యాగ్ నుంచి యాక్షన్ ఎలిమెంట్స్ స్టార్ట్ అవుతాయంట. అక్కడి నుంచి సెకండ్ హాఫ్ అంతా చాలా రేసీగా అదిరిపోయే యాక్షన్ ఘట్టాలతో కథని నడిపించినట్లు ప్రచారం జరుగుతోంది. ఓవరాల్ గా ఆడియన్స్ కి విజువల్ ఫీస్ట్ గా 'పుష్ప 2' ఉండబోతోందని అనుకుంటున్నారు.

## తేజ సజ్జా మిరాయ్.. ఆడియో హక్కులపై భారీ డీల్




యువ కథానాయకుడు తేజ సజ్జా ప్రధాన పాత్రలో రూపొందుతోన్న ఫాంటసీ యాక్షన్ డ్రామా మిరాయ్ ప్రీ రిలీజ్ ప్రమోషన్ ఫేజ్‌లో ఊపందుకుంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో భారీ బడ్జెట్‌తో రూపొందుతోన్న ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలను ఏర్పరుచుకుంది. తాజాగా, ఈ సినిమాకు సంబంధించిన మరో ముఖ్యమైన అప్‌డేట్ హాట్ టాపిక్ గా మారింది. ప్రముఖ మ్యూజిక్ కంపెనీ టిప్స్ అన్ని భారతీయ భాషల ఆడియో హక్కులను సొంతం చేసుకుంది. ఈ భారీ డీల్ 2.75 కోట్ల రూపాయలకు కుదిరినట్టు సమాచారం. సినిమా నిర్మాణ విలువలు, దాని పాన్ ఇండియా పరిధి, సంగీత దర్శకుడు హరి గౌర ప్రతిభను దృష్టిలో పెట్టుకుని ఈ డీల్ కుదిరినట్టు పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. హనుమాన్ సినిమాకు హరి అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇక 'మిరాయ్' వంటి భారీ విజన్ ఉన్న చిత్రానికి అంతర్జాతీయ స్థాయి ప్రమోషన్స్, ఆడియో ప్లాట్‌ఫామ్ అందించడానికి టిప్స్ సమర్థంగా పనిచేయగలదని చిత్ర బృందం నమ్మకంగా ఉందట. మిరాయ్ కథ, కథనంలోనే కాకుండా సంగీతంలో కూడా డిఫరెంట్ గా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఇందులోని పాటలు అన్ని భాషల ప్రేక్షకులకు చేరువయ్యేలా, ట్రెండింగ్‌కి తగ్గట్లుగా ఉంటాయని సమాచారం. ఈ సినిమాకు సంబంధించిన మొదటి గ్లింప్స్ విడుదలైనప్పటి నుంచి పాటల మీద ఉన్న ఆసక్తి పెరిగింది. ముఖ్యంగా, ఫాంటసీ నేపథ్యంలో రూపొందిన ఈ సినిమా బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ మరియు పాటల కాంబినేషన్ సినిమాకు మరింత హైప్‌ను తీసుకురావడం ఖాయం. తేజ సజ్జా ఈ చిత్రంలో పవర్ఫుల్ యోధుడిగా కనిపించబోతున్నారు. ఇదివరకే విడుదలైన పోస్టర్‌తో ఆయన లుక్, సినిమాపై ప్రేక్షకులలో కుతూహలం పెరిగింది. మిరాయ్ సినిమా తేజ సజ్జా కెరీర్‌లో ట్రెండ్ సెట్టర్ గా నిలవడం ఖాయమని చిత్ర యూనిట్ అంచనా వేస్తోంది. కథ, విజువల్ ఎఫెక్ట్స్, మ్యూజిక్ అన్నీ కూడా ఈ సినిమాను అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దుతున్నాయి. టిప్స్ మ్యూజిక్ హక్కులను సొంతం చేసుకోవడంతో మంచి బజ్ ఏర్పడింది. పాటల ప్రమోషన్, మార్కెటింగ్ వ్యూహాలు టిప్స్ తీసుకోవడం సినిమాకు మరింత ఉత్సాహాన్ని తీసుకొస్తుంది. అంతేకాక, ఈ డీల్‌తో పాటు సినిమా బిజినెస్ విషయంలో మంచి ఆదాయాన్ని నమోదు చేస్తుందని నిర్మాతలు ఆశిస్తున్నారు. 2025 ఏప్రిల్ 18న మిరాయ్ 2%ఞ% మరియు 3%ఞ% ఫార్మాట్లలో విడుదల కానుంది. ఇప్పటికే పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలు ఉన్న ఈ చిత్రానికి సంబంధించిన ప్రతి అప్‌డేట్ మరింత చర్చనీయాంశంగా మారుతోంది.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R P Publications, #6-3-1880,Vanasthalipuram,Ranga Reddy(Dist),Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50, Shankar palli, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459 , email : prajakshetram1@gmail.com , https://prajakshetram.in , RNI NO. TELTEL/12330